Reg. No. 1118. విడిపత్రిక 2 అణాలు.

ఆంధ్రపత్రిక

315437

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Wednesday, 10-11-1943 No. 185

'ఇంతటి తుపాను ఏనాడు చూడలేదు'

ప్రభుత్వంవారు, ధర్మాత్ములూ బాధితులకు సహాయపడాలి

సబ్ కలెక్టరు అధ్యక్షతక్రింద శ్రీకాకుళం పౌరముఖ్యులసభ

శ్రీకాకుళం, నవంబరు 7:—

ఇంతటి తుపాను ఇప్పుడు జీవించివున్నవా రెవరూ ఎరగరనియూ, 1938 లో వంశధారానదీ ప్రవాహంవల్లనైనా ఇంతటి భీభత్సం జరగలేదనీ ప్రభుత్వంవారూ, ధర్మాత్ములగు ప్రజలూ వెంటనే బాధితులకు తోడ్పడవలెననీ విజ్ఞప్తిచేస్తూ శ్రీకాకుళం పౌరసభలో స్థానికపెద్ద లనేకులు ఉపన్యాసాలు చేశారు.

తే 7 దీ సాయంకాలము శ్రీకాకుళం మ్యునిసిపలు మైదానమునందు తుపానుబాధితుల సహాయకమిటీవారి యాజమాన్యమున గొప్ప బహిరంగసభ జరిగెను. ప్రభుత్వోద్యోగులు, భూస్వామందులు, పాటకజనులు, వకీళ్లు సుమారు 5,000 వరకు వచ్చిరి. సబ్ కలెక్టరు శ్రీ డి. జే. సి. క్రాలీ ఐ.సి.యస్. గారు అధ్యక్షత వహించిరి.

శ్రీయుతులు పుల్లెల సీతారామయ్య (పబ్లికు ప్రాసిక్యూటరు) పసుమర్తి వెంకట సుబ్బారావు, చల్లా నరసింహులునాయుడు ఎం.ఎల్.ఏ.(చైరుమాను)చట్టిచిన్నపూర్ణయ్య పంతులు, కోముఅప్పారావునాయుడు, న్యాపతి నర్సింహస్వామి, బలిదేవపల్లి నాగేశ్వరశాస్త్రి, చింతగింజ రాజేశ్వరరావు, బరాటము రవణయ్యచెట్టి, నాయని సుబ్బారావుగారలు దినవారు నుదాహరించిన తీర్మానములపై మాట్లాడుచు యింతటి తుపాను యిప్పుడు జీవించియున్నవా రెవరు నూ ఎరుగరనియు, 1905 వ సం॥ తుపానైనా యీ పట్నమునకు యింతటి నష్టము కల్గించలేదనియు 1911, 1923, 1931 సం॥లో యీ ప్రాంతమున గాలివాన, నాగావళీప్రవాహములు సంభవించినప్పుడును 1938 లో వంశధారా నదీప్రవాహమువలననైననూ యింతటి భీభత్సము జరుగలేదనియు, కేవలము నదీతటములనున్న గ్రామములకే దెబ్బ తగిలెననియు, యిప్పుడు యీ తుపానుకు పూరి యిండ్లున్నవి చాలవరకు నేలమట్టమగుట, పెంకుటిండ్లు, మేడలు మొదలగున విన్నియు ఒకటైనా తప్పకుండా నష్టమగుట మరియు ధాన్యము చోడి మొదలయిన ఆహారపదార్థములు తడిసిన వనియు, ఇండ్లు కోల్పోయిన గ్రామీయులు చెట్లక్రింద తలదాచుకొనే ఎండకు, చలికి బాధపడుచున్నారనియు, అట్టివారికి ఉదారహృదయులు ధనసహాయముచేసి కృతకృత్యులు కావలెననియు కోరిరి.

శ్రీకాకుళం టవును తే 31-10-43 దీకి పూర్వము ఎంతటి కళతోను, ఎంతటి ఔన్నత్యముతోను వుండెడిదో యిపుడు అంతటి దురవస్థకు వచ్చి జీవచ్ఛవమువలె పడిపోయిన సౌస్కూలు బిల్డింగులతోనూ, కళావిహీనముగా నున్నది. ఇట్టి నగరమును ఘనతవహించిన మన మద్రాసు గవర్నరుగారు వచ్చుసరికి యథాప్రకారముగా నిర్మించుటకు ప్రభుత్వమువారీ మ్యునిసిపాలిటీకి అధికారము యా. 50 వేలైనా విరాళ మొసంగవలెనని ఉపన్యాసకులు చెప్పిరి.

యువకులు, విద్యార్థులు, విరివిగా వలంటీర్లుగా చేరి తుపానువల్ల బాధితులకు అన్నివిధముల సహాయము చేయుగోరిరి. ఈ క్రింద నుదాహరించిన తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

తీర్మానములు

(1) ఈ సభవారు శ్రీకాకుళం డివిజన్ లో యీ మధ్య పెట్టిన భయంకరమైన తుపానుకష్టనష్టముల పొందిన బీదలకు మన మద్రాసుప్రభుత్వంవారు సాధ్యమైనంతత్వరగా ఉదారమైన విరాళములను యిచ్చి గాలివాన బాధితులకు కష్టనష్ట నివారణము చేయుగోరుచున్నారు.

(2) భారతదేశములోనున్న అన్ని విధములను సంస్థలను దయార్ద్రహృదయులను యీ తుపానుబాధితులకు ధనసహాయములను వస్తుసామగ్రి సహాయమును సర్వవిధముల చేయవలెనని యీ సభవారు ప్రార్థించుచున్నారు.

(3) ఈ శ్రీకాకుళం పురపాలక సంఘమునకు యీ తుపానుచే గల్గిన బ్రహ్మాండమగు నష్టమును పూరించుటకుగాను ప్రభుత్వంవారు ఉదారమగు విరాళము లొసంగ యీ సభవారు కోరుచున్నారు.

4. సబుకమిటీలను వివిధ తాలూకాలలో యేర్పరచి ఆయా ప్రాంతములలోని గాలివాన బాధితులకు సహాయము చేయుటకు తీర్మానించడమైనది.

5. శ్రీకాకుళం డివిజనల్ సైక్లోన్ రిలీఫ్ కమిటీవారు చందాలను, విరాళములను వసూలు చేయుటకు, నష్టబాధితులకు ఖర్చు పెట్టుటకు ఈ సభ అధికార మిచ్చుచున్నది.

6. విశాఖపట్నం జిల్లా కలక్టరు, విజయ

(3 వ పేజీ చూడుడు)

జయప్రకాశ నారాయణ గారికి న్యాయవిచారణ జరగాలి

లాహోరు హైకోర్టు ఉత్తర్వు

లాహోరు, నవంబరు 9:—

బీహారులోని కాంగ్రెసు సోషలిస్టు నాయకుడైన జయప్రకాశ నారాయణ గారిని కోర్టులో హాజరుపరచవలె ననియు వారి విషయంలో న్యాయవిచారణ జరుగవలె ననియు కోరుచు అలహాబాదులోని కాంగ్రెసు ప్రచారకురాలైన శ్రీమతి పూర్ణిమా బానర్జీగారు ఒక పిటీషను లాహోరు హైకోర్టులో దాఖలుచేసిరి జయప్రకాశనారాయణగారు ఇటీవల పంజాబులోనే అరెస్టుచేయబడిరి. ఆపిటీషనను లాహోరు హైకోర్టు న్యాయమూర్తియగు సర్ అబ్దుల్ రహీమాను గారున్నూ ప్రధాన న్యాయమూర్తియున్నూ అంగీకరించి ఆరీతిగా నవంబరు 23 తేదిని హాజరుపరచవలె నని ఉత్తరువు జారీచేశారు.

పిటీషనరు తరపున హెచ్. ఆర్. పర్డీవాలాగారు పనిచేసారు. అటుపిమ్మట పోలీసువారు పర్డీవాలాను కూడా అరెస్టుచేసారు.

జనరల్ జీరో రాజీనామా

లండన్, నవంబరు 10:—

ఫ్రెంచి జాతీయవిముక్తి సంఘాధ్యక్షపదవికి జనరల్ జీరో రాజీనామా యిచ్చినట్లు ఆల్జీర్స్ రేడియోలో ప్రకటించారు.

పోర్టోరికోలో కార్డెల్ హుల్

వాషింగటన్, నవంబరు 9:—

మాస్కో నుండి ప్రయాణమై వచ్చిన కార్డెల్ హుల్ (అమెరికా విదేశాంగ మంత్రి) పోర్టోరికో చేరినాడు.

వచ్చేయేడు యుద్ధంలో తీవ్రఘట్టం

రష్యను వీరులకు చర్చిల్ ప్రధాని జోహారులు

బ్రిటిషు సామ్రాజ్యాన్ని చెక్కుచెదరనీయనని పునఃప్రతిజ్ఞ

లండను, నవంబరు 9:—

1944 లో యూరప్ యుద్ధం చరమదశకు రాగలదనీ, బ్రిటిష్ అమెరికన్ ప్రాణాలు అశేషంగా అందులో బలిగాక తప్పదనీ, ఆ మీదట విజయం మిత్రమండలికి తథ్యమనీ నేడు ఒక లండన్ సభలో ప్రధాని చర్చిల్ ప్రసంగించాడు.

మాస్కో నిర్ణయాలపట్ల రష్యాపైఖరి, సోవియట్ రష్యా వీరచరితము, ఇటలీ యుద్ధగతి, తదితరముఖ్యాంశములను అనేకములను చర్చిల్ తన ఉపన్యాసంలో పేర్కొనినాడు.

లండన్ పురపాలకసంఘం చర్చిలుప్రభానికి ఇటీవల "ఫ్రీడం" (పౌరస్వాతంత్ర్యమన్న గౌరవచిహ్నం) ప్రసాదించినది. ఆ సన్మానానంతరం ఇదే ప్రథమంగా చర్చిల్ పురపాలక సంఘభవనంలో అభిభాషించడం. సభను లార్డ్ మేయర్ (పురపాలక సంఘాధ్యక్షుడు) చర్చిల్ గౌరవార్థం ఏర్పాటు చేసినాడు.

ప్రసంగవశంగా, మాస్కోసంభాషణల పట్ల సోవియట్ రష్యా వైఖరిని బ్రిటిషు ప్రధాని ఈ విధంగా వర్ణించినాడు.

"తమతోకూడి యుద్ధంలో అమెరికనులు బ్రిటిషువారు చివరవరకు నిశ్చలంగా నిలిచిపోయి సఫలులవలెనని హృదయపూర్వకంగా వాంఛిస్తున్నారని మన రష్యనుమిత్రులు సంపూర్ణంగా గ్రహించినారు. ఇంతకు మునుపు సైతంవారి అంతరంగంలో ఇటువంటి భావములు వుండివుండవచ్చును గాక! కాని నేడు వారికి మన అభిలాష పరిపూర్ణంగా తెలిసిపోయింది. అంతేగాక యుద్ధానంతరం పీడిత ప్రపంచపునరుద్ధరణకై అమెరికా బ్రిటనులు తమతోకలసి కృషిచేయగలవని మన రష్యన్ నేస్తములకు నమ్మకం గలిగినది."

స్టాలిన్ చర్చిల్ రూజవెల్టుల సభ?

పిమ్మట స్టాలిన్, చర్చిల్, రూజవెల్టుల సమావేశం సైతం జరగగలదని లీలగా సూచిస్తూ చర్చిల్ ప్రధాని ఇలా అన్నాడు.

"ఈ యుద్ధానుభవంచేత నా కొక సంగతి స్పష్టమైనది. వివిధ రాజ్యప్రతినిధులు ఒండొరులతో కలుసుకొని, హృదయం విప్పి సాగించిన సంభాషణలు యుద్ధకార్యమును సాగించడానికి యుద్ధానంతరశాంతి కార్యక్రమం నెరవేర్పడానికి అత్యధికంగా తోడ్పడగలవు."

"అందుచేత రాజ్యత్రయాధిపతులు పరస్పరం చర్చించుకోగలగడానికి సాధ్యమైతే బాగుండునని నా తలంపు. ఎప్పుడో ఒకనాడు ముగ్గురు కలిసికోగలరనే ఆశను నేనింకను విడిచిపెట్టలేదు."

సోవియటుయోధులకు ప్రశంసావాక్యములు

ఆతర్వాత రష్యనువీరయోధుల చరితమును ఈవిధంగా చర్చిల్ ప్రశంసించినాడు:

"సోవియట్ సేనలకు మార్షల్ స్టాలినుకు ఇదే మన జోహారులు. మన విదేశాంగమంత్రి మాస్కో వెళ్ళినపని అతి జయప్రదంగా నెరవేరినందుకు మనమందరము ఆనందభరితు

(3 పేజీ చూడుడు)

ఆరు నూరైనా నూరారైనా ధైర్యం కోల్పోను

నాజీనాయకులసభలో హిట్లరు ప్రసంగం

జర్మను ప్రజలకు తీవ్ర హెచ్చరికలు

లండను, నవంబరు 9:—

సిసిలీలో దిగడం ఒకఎత్తు, ఛానల్ మీదుగా సేనలు తెచ్చి లేక నార్వేలో దిగి దండయాత్ర సాగించడం మరొక ఎత్తు అని మిత్రమండలి గ్రహించడం ఎందుకైనా మంచిది అన్న ధోరణిలో హిట్లరు న్యూనికులో జరిగిన నాజీనాయకుల సభలో ప్రసంగించాడని తెలియవచ్చింది.

హిట్లర్ ప్రసంగ వశంగా ఇంకా ఇలా అన్నాడట.

"నేను నా అనుచరులను పరిత్యాగం చేశానని, నాకు రోగం వచ్చిందనీ, కీడుమూడిందనీ తప్పుడుప్రచారం సాగుతున్నది. ఒక మాటమాత్రం వినండి. ఏమైనా కావచ్చు కాని నేను ధైర్యం గోల్పోవడం కల్ల. భగవంతుడు ఒకవ్యక్తిని ఏకకార్యార్థం సృజించి, లక్ష్యసిద్ధికాకమునుపే, అవ్యక్తిని నిర్మూలించడని నా విశ్వాసం. అందుచేత జర్మను ప్రజలకి దే నా సందేశం. నిశ్చలమనస్కులై వుండండి. అంతిమవిజయం మనదే.

జర్మని ఉద్ధరణే నా ఆశయం

ఆంగ్ల అమెరికన్ ప్రభుత్వోద్యోగుల ప్రకటనలపై హిట్లర్ ఇలా వ్యాఖ్యానించాడట.

"వారంతంలో కొన్ని పునరుద్ధరిస్తారట. జర్మనీ ఉద్ధరణేనా ఆశయం.

"శత్రువులపై మన ప్రతీకారం జరుపగల రోజులు యెంతోదూరంలేవు. అమెరికా మనకు దూరానవుండవచ్చును. కాని వారికి టనిల్చివున్న మరొక దేశంలేదు. దాని పని మొదట పట్టిస్తాము."

అబద్ధ ప్రచారమట

తనపై జరిగిన అబద్ధ ప్రచారాన్ని ఖండిస్తూ హిట్లర్ ఇలా అన్నాడు.

గోరింగ్‌ను నేను పదవినుండి తొలగించానని ఒకరోజు మరితరుల ఉద్యోగాలు ఊడబెరికానని మరొక రోజు ఈ విధంగా నామీద అబద్ధప్రచారం సాగుతున్నది.

"ఏమైనాసరే జర్మనుల నిరోధకశక్తి అమరం. అంతేగాక మిత్రరాజ్య విజయంవల్ల లాభించగలవారు జర్మనీలో ఎవరు లేరు. కాకుంటే దేశద్రోహులు స్వార్థపరులై వర్తింపగలరు. అట్టివారిని నిర్దాక్షిణ్యంగా బలి ఇచ్చేస్తాము."

రూజవెల్టు చెప్పినవి మోసపుమాటలట

మిత్రరాజ్యాల వైమానికుల బాంబులవల్ల జర్మనీ చాల నష్టపడితదని అంగీకరించి, హిట్లరు ఆతర్వాత ఇలా అన్నాడు:—

"బాంబు యుద్ధానికి దిగవద్దని నాకు ఒక విన్నపాన్ని ప్రెసిడెంటు రూజవెల్టు పంపినాడు. అవన్నీ దొంగమాటలు. అవతలి పక్షానికి సమయంకోసం ఆయన ఆపని చేశాడు. బాంబుదెబ్బలకు జర్మనులు జడవరు. వాళ్లక్రోధాన్ని మరింత ప్రజ్వలిస్తుంది. ప్రతీకారవాంఛ ప్రబలం కాగలదు."

లోకోద్ధరణ సంకల్పవోళన

మిత్రమండలి లోకోద్ధరణ సంకల్పాన్ని హేళనచేస్తూ హిట్లర్ ఇలా అన్నాడు.

"ప్రపంచ పునరుద్ధరణ కోసం కమిటీలు ప్రణాళికలు తయారవుతున్నవి. ఇంతకంటె మిత్రమండలి సభ్యులు ఎవరియిల్లువారు చక్కబెట్టుకోరాదా? అమెరికాలో చూడండి. ఆదేశంలో నేడు 13 లక్షలమంది నిరుద్యోగులున్నారు. అమెరికా తనసంగతే తాను చక్కబెట్టుకోలేకుండా వున్నది.

"ఈవరకే తమకు గెలుపువచ్చేసినట్లు జర్మనీ శత్రువులు ప్రచారం సాగిస్తున్నారు. సమావేశం తర్వాత సమావేశం జరుపుకుంటున్నారు. తమలో తమకుగల విభేదాలను తొలగించుకోడానికి ప్రయత్నపడుతున్నారు.

నిజం ఇదట

"జర్మనీ అనేక సైనికబృందాలను వివిధ రంగాలలో యుద్ధంలో పాల్గొననీయక

(2..వ పేజీ చూడుడు)

కెర్చి రష్యనుల స్వాధీనమైనది

యూక్రేన్‌లో పురోగమనం

మాస్కో, నవంబరు 9:—

నేటిదినం ఉదయం కెర్చినగరం రష్యాసేనల స్వాధీనమైనట్లు యిచ్చటి అనధికారవార్త వెలువడినట్లు మాస్కోలోని రూటరు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు,

యూక్రేనియాలో పురోగమనం సాగిస్తున్న సోవియటుసేనలు మకర్రా, వైశి, బబుకోవు నగరాలు మరి 60 జనావాసములను స్వాధీనపరచుకొనిరని ఒక అధికార ప్రకటన గావింపబడినది.

కీవునగరం రష్యనుల స్వాధీనమై 8 దినములైనది. రష్యాసేనాని జెనరలు వాటుటను సేనలు జర్మనిసేనలకు ఎట్టి విశ్రాంతి నివ్వక వెంటనంటి తరుము చున్నవి. ఇప్పటికి రష్యా సేనలు కీవునుండి వాయవ్యంగ 55 మైళ్లు నెరుతిదిక్కున 50 మైళ్లు ముందుకు నడచినవి. నీపరునది ప్రక్కన నున్న జర్మనీసేనలు నిశ్శేషమొనర్పబడుచున్నవి. కీవునుండి సోవియటుసేనలు వలయాకారంగ రెండు వైపులనుండి పురోగమనం సాగిస్తు, నీపరునది వంపులోనున్న శత్రుసేనలు తప్పించుకొని పోవుటకు వీలులేని విధమున త్వరితగతిని పురోగమనం సాగిస్తున్నవి. ఈ రెండు వైపులనుండి వచ్చుచున్న రష్యాసేనలు అత్యల్పకాలములోనే కలియగలవు.

జర్మని ఖయిదీలు

నవంబరు 8 మొదలు 6 తేదీలలో కీవుయుద్ధరంగమున 15 లేలమంది జర్మనులు మరణించి రనియు, 6200 మంది ఖైదీలుగ పట్టుబడిరనియు ప్రకటింపబడినది.

ఈ ప్రహసనమును అంత మొందించవలెను

కామన్స్ సభాచర్చవిషయమై డా॥ జయకరు ప్రకటన

బొంబాయి, నవంబరు 10:—

ఎమ్. ఆర్. జయకరుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

భారతదేశ ఆహారస్థితి విషయమై యిటీవల జరిగిన చర్చ సమయమున 600 పైబలుకు సభ్యులలో సభకు హాజరైనవారిసంఖ్య 8ర్, 63 మధ్యనుండెనను విషయము భారతీయులకు బాగా తెలియవలసియున్నది. బహుకొద్ది పత్రికలు మాత్రమే ఈ విషయమును ప్రకటించెను. ఐరోపాలో నెంత చిన్నదేశస్థితిగతులు చర్చకు వచ్చినను సభకు హాజరగు ప్రధాని చర్చిలు 40 కోట్ల బ్రిటిషుపౌరుల దుస్థితి చర్చకు వచ్చినప్పుడు సభకుహాజరై, చర్చలో పాల్గొనకపోయెను. ఈ ఆరువందలమంది 7 వేల మైళ్లనుండి భారతదేశమును పరిపాలింపగలరను ప్రతీతి అపత్యమని యిందువల్ల ఋజువగుచున్నది. ఈ నాటకమును అంతముచేయవలసిన సమయము రాలేదా? వారికి మనకు యేమి సంబంధము కలదు? మనకష్టములకు విలపింపవలసిన అగత్యము వారికేమి కలదు?

కలకత్తాలో క్షుధార్తుల మరణములు

కలకత్తా, నవంబరు 9:—

కలకత్తా నగరంలోను పరిసరములలోను గల ఆస్పత్రులలో 118 మంది దిక్కులేని దీనజనులను క్షుధార్తులు నిన్న చేర్చుకోబడిరి. వారిలో 65 మంది మరణించిరి. నిన్న ఆస్పత్రులలోనుండి 67 మందిని చికిత్స పూర్తి అయినందున పంపివేసిరి.



సహజంగా, ఆమె తన ముద్దుల కుమారుణ్ణి చూసుకొని గర్వపడుతున్నది. అయితే, ఈ తల్లి లభ్యమయ్యే గర్భాశయ రోగ నివారకౌషధాలలో ఉత్తమమయిన శాంతి అశోకను సేవించి, స్త్రీల ఆరోగ్యాన్ని అందాన్ని నాశనంచేసే ప్రత్యేక స్త్రీ వ్యాధులు రాకుండా తనను కాపాడుకొని సుఖంగా వున్నది.

శాంతి అశోక

ఉత్తమ గర్భాశయ రోగనివారిణి

శాంతి కుటీరం, తణుకు ప. గోదావరి

సోల్ ఏజంట్లు:—శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు

SAK 5 TG

పోలవరం, బుడమేరు ప్రాజెక్టుల విచారణ

తుంగభద్ర ప్రాజెక్టు---నిజాంప్రభుత్వముతో సంప్రదింపులు

శ్రీ గుమ్మిడిదల సుబ్బారావుగారితో అడ్వైజరు రామమూర్తిగారి సంభాషణ

మద్రాసు, నవంబరు 9:—

నేడు ఆంధ్రస్వరాజ్యపార్టీ అధ్యక్షులగు శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారు అడ్వైజర్లగు శ్రీ కొంతిరామమూర్తి, టి. ఆస్టిన్ గార్లతోనున్ను, స్థానికశాఖాకార్యదర్శి వి. ఎన్. కుడ్వాగారినిన్ను సందర్శించిరి. శ్రీ రామమూర్తిగారు రాయలసీమక్షామముకొరకై ప్రభుత్వము రెండుకోట్లు ఖర్చు పరచెననియు, దైవకృపవల్ల యిప్పటికి గండము గడచినట్లే భావించుచున్నామనియు, ముందుకు తుంగభద్రాప్రాజెక్టువిషయమై హైదరాబాదుప్రభుత్వముతో సంప్రదింపులు సాగించెదమనియు చెప్పిరి. వచ్చే నెలలో శ్రీ రామమూర్తిగారు గుంటూరు, బెజవాడ, రాజమండ్రి విచ్చేయునప్పుడు పోలవరం, బుడమేరు ప్రాజెక్టుల గూర్చి తగు విచారణ గావింతుమనియు, యీ ప్రాజెక్టుల పనిని ఆపుటకు రాయలసీమక్షామపనులే కారణ మనియు; వీనిని విరమించవలెనని ప్రభుత్వ మెన్నడును ఉద్దేశించలేదనియు; శ్రీరామమూర్తిగారు స్పష్టపరచిరి.

చీరాలప్రాంతమందలి చేనేతమగ్గములగూర్చియు శ్రీ సుబ్బారావుగారు ప్రస్తావించగా, ప్రభుత్వము కొంతవరకు స్టాండర్డు మిల్లుబట్ట దిగుమతికి అంగీకరించినను, మన గ్రామాదులలోని చేతిమగ్గముల పోషణను నన్నపూర్ణప్రభుత్వ మెన్నటికిని విడనాడదని శ్రీ రామమూర్తిగా రభయమిచ్చిరి.

మేయరు: డాక్టరు నియమతుల్లా. డిప్యూటీ మేయరు: పి. ఎస్. భాస్యంచెట్టి.

ఆస్టిన్‌గారితో సంభాషణ

ఆస్టిన్ గారితో శ్రీ సుబ్బారావుగారు మునిసిపాలిటీలు, జిల్లాబోర్డుల ఆర్థికస్థితిగూర్చియు, ఈ సంస్థలలో పనిచేయువారల జీతభత్యముల గూర్చియు చర్చించిరి. ఆస్టిన్ గారి సంస్థల ఆదాయముల నభివృద్ధిపరచుట అవసరమేయని అంగీకరించుచు వీరి యుద్యోగుల కరువు భత్యములగూర్చి సహాయపడుటకు ప్రభుత్వమువారు యోచించుచున్నారనియు, తప్పక కొంత సాయము జరుగగలదనియు, చెప్పిరి. ముఖ్యముగ మునిసిపాలిటీలలోని పాకీపనివాండ్రు స్వల్పజీతగాండ్రయెడ వీరు చాలా సానుభూతి కనుపరచిరి. ఇతరపనుల గూర్చి స్థానికసంస్థలు సాధ్యమైనంతవరకు స్వయంకృషిపై ఆధారపడుటయుంచిదనియు, ఈ సంస్థలుచేయు యత్నములకు ప్రభుత్వము సానుభూతితో తోడ్పడగలదనియు, చెప్పిరి

మునిసిపల్ ఉద్యోగుల ఉపయోగార్థమై ప్రత్యేక స్టోర్సుగూర్చి చర్చించుచు కోఆపరేటివ్ అంగళ్ళకును, ప్రత్యేక మునిసిపల్ స్టోర్సుకునుగల వ్యత్యాసమును శ్రీ సుబ్బారావుగారు ఆస్టిన్ గారికి ఎఱుకపరచిరి.

కృష్ణా గుంటూరు జిల్లాబోర్డుల పునర్నిర్మాణము 1-4-44 తేదీకి గాని జరుపసాధ్యముకాదనియు, అయినను తిరిగి వ్రాసినచో యోచింతుమనియు ఆస్టిన్ గారనిరి. బళ్లారి సభల విషయముగూడ ఈ సంభాషణలో ప్రస్తావింపబడెను.

కుడ్వాగారితో శ్రీ సుబ్బారావుగారు మునిసిపాలిటీల ఆర్థిక యిక్కట్టులగూర్చియు కాన్సిల్ సమావేశములందలి ప్రశ్నోత్తర విధానము గూర్చియు, బెజవాడ మునిసిపాలిటీకి సంబంధించిన పరిపాలనాని వేదిక హరిజనుల ప్రాతినిధ్యముమున్నగు కొన్ని స్థానిక విషయములగూర్చియు ముచ్చటించిరి.

వేలం అమ్మకము

నెల్లూరు రంగనాయకులపేట, గోపురం వీధి, 6-వ వార్డులో, నెం. 36, (ప్రాత నెం 52) గల ఇల్లు, స్థలము, యేలంలో అమ్మబడును. విస్తీర్ణము 26 అంకణాలు. ది 1943 సం. నవంబరు 14-వ తేదీ ఆదివారం ఉదయం 10.00 లకు, గ్యాలీ అండ్ కో, వర్మమెంటు ఆక్షనర్లు, మౌంటురోడ్డు, మద్రాసువారిచే వేలము జరుపబడును. మా ప్రతినిధి యీనెల 11-వ తేదీ గురువారం నుంచి, సదరు ఆవరణలో మకాం చేయుదురు. పైటిల్ డీడ్లువారి వద్ద పరిశీలించుకొనవచ్చును.

బెండరు నోటీసు

మచిలీపట్టణం పోర్టులో పాత బార్ వద్ద పుష్పకయ్యకు అడ్డు కట్టకట్టుటకు-(సముద్రము పొంగి రాకుండా రాతితో కట్ట కట్టుట) ది 1943 సం. డిసెంబరు 7-వ తేదిన మధ్యాహ్నం గం. 3 లవరకు, ఈ దిగువ సంతకముచే నొక్కారిచే, మద్రాసు, ఎస్ప్లనేడ్ నందలి, బొంబాయి మ్యూచుయల్ బిల్డింగులలో రెండవ అంతస్తులోని, వారి ఆఫీసువద్ద, టెండర్లు తీసుకొనబడును.

పూర్తి వివరాలు గల టెండరునోటీసు; తదితర టెండరు దాఖ్యుమెంట్లకు ఈ ఆఫీసందు సెట్టు 1-కి రూ 10/-లు చెల్లించి తీసుకొనవచ్చును.

పని నిర్వహించుటకు ధరావతు మొత్తము రూ. 990/-లు, సెక్యూరిటీ డిపాజిట్టు రూ. 990 లు చెల్లించవలెను.

పబ్లియు. ఎఫ్. రఫ్లీ,
ప్రెసిడెన్సీ పోర్టు ఆఫీసరు.

వేలం నోటీసు

విజయనగరం యెస్టేటు యిలాకా విజయనగరం "ఎ", "బి" రాణాలతాలూకా యీ దిగువను ఉదహరింపబడిన బంజరు భూములయొక్క సాగుహక్కు నజరానాకు 1-12-43 తేదీని కోటలో బహిరంగముగా యేలం వేయబడును.

		యు.	శెం
గంట్యాడ	సర్వే 1/C	29	91
వెదుళ్లవాడ	,, 95/A2	80	10
గోవిందపురం	,, 182	58	63
,,	,, 184	47	27
నల్లిమర్ల	,, 39	63	35
		279	26

భోగట్టాలు వల్లయువారు మజూరు రెవిన్యూ ఆఫీసులో గాని రాణాఆఫీసులలో గాని తెల్సుకొనవచ్చును.

(సం) కె. ఎస్. అనంతరామన్,
ఐ. సి. ఎస్., యెస్టేటు కలెక్టరు.

నోటీసు

పార్వతీపురం డి॥ ము॥ కోర్టు
O. S. No. 164/1943

వాదులు—సుంకర పీరయ్య వగయిరాలు.
ప్రతివాదులు—విష్ణుకాంతల యర్రయ్య వగయిరాలు.

విష్ణుకాంతం యర్రయ్యకు - 1 వ ప్రతివాది. ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1 వ వాది వగయిరాల పేరున 1 ప్రతివాది తే 1-8-1929 దిన రు. 300-0-0 అసలుకు వ్రాయించి యిచ్చిన అయిదేజు తనఖాపత్రంతాలూకు అసలువృద్ధులు రాబట్టుటకు వాదులు దావా దాఖలుచేసిరి గనుక అందుకు 1 ప్రతివాదికి గల ఆక్షేపణలను తే 13-11-43 దిని ఉదయం 11 గంటలకు యీకోర్టుయెదుట హాజరుఅయ్యి తెలియపర్చుకోవలెను.

పార్వతీపురం } డి. ఎస్. ప్రకాశరావు,
వాదుల తరఫు ప్లీడరు.

తప్పకుండా ఆఖరువారం

మీరు చూచితీరవలెను

"నిమాన్" (హిందీ)

సంగీతమయ చిత్రము

వెల్లింగ్ టన్ లో

మౌంటురోడ్డు — ఫోను : 2394

(సర్ బీంవారి విడుదల)

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, వగుమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి ఇంద్రయోనిధూళి నుంచి బలమును కలుగజేయును శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు

గంటలపంచాంగం

స్వభాను సం॥ కార్తీక శు॥ చతుర్దశి 1943 సం॥ నవంబరు 11 గురువారం

శు॥ చతు ఉ 8-30 అశ్వి ఉ 10-6 శేష వర్జ్యం ఉ 7-45 కు.

శు॥ పూర్ణిమ నవంబరు 12 శుక్రవారం

శు॥ పూ ఉ 7-33 పాడ్యమి తె 6.52 భర ఉ 9-45 వర్జ్యం రా 9-56 ల 11-33 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తీక శు॥ త్రయో॥ బుధవారము.

తుపాను భీభత్సము

గంజాము, విశాఖపట్నము జిల్లాలలో సంభవించిన తుపానుయొక్క విధ్వంసక ఫలితములు మొదట అనుకొనిన దానికంటె గూడ అతిభీకరముగ నున్నవని ఇపుడిపుడే వచ్చుచున్న వార్తలవలన వెల్లడి యగుచున్నది. గత నలుబది వత్సరములలో నీకోస్తాప్రాంతములనేక తుపానులకును వరదలకును గురియయ్యెను. కాని వానిలో నేవియు కూడ ఇంత భీభత్సమును కల్గించియుండలేదు. రాష్ట్రీయప్రభుత్వము వారీ విషయమును గురించి గావించిన సంగ్రహమగు ప్రకటనయందు కూడ, తుపాను చెలరేగిన సాలూరు, బొబ్బిలి, శ్రీకాకుళం, చీపురుపల్లి పాలకొండ తాలూకాలయందు విశేషమగు నష్టమే సంభవించినటులంగీకరించి యుండిరి. ఇవిగాక ఇచ్ఛాపురం, టెక్కలి, పాతపట్నం తాలూకాలు గూడ అపారమగు నష్టమునకు గురియైనటు లిపుడు దెలియుచున్నది. ఈ తుపానుతో పాటు ఉప్పెన కెరటమును వంశధారానదియును గూడ విజృంభించుట వలన, కళింగపట్నమువంటి కోస్తాప్రదేశము లింతకంటెను భయంకరమగు విపత్తునకు గురియైనవి. కోస్తాగ్రామములలో ఇంచుమించు గృహములన్నియును గూడ తుడిచిపెట్టబడెనని దెలియుచున్నది.

ఘోరమగు నిట్టి విపత్సమయమున జిల్లాయధికారులును, స్థానికప్రముఖులును గూడ వివిధప్రాంతములలో నిరాశ్రయులైన వేలకొలది ప్రజలకు మార్గము కన్పించువరకు తినతిండియు కట్టగుడ్డయు లైన యొసగి తోడ్పడుట ప్రజల కనీసధర్మము. స్థానిక ప్రజ లిందుకుగాను, అపుడే ప్రత్యేకసంఘమును నియమించుకొని, బాధితులకు సహాయము సమకూర్చుచున్నారు. ఇతర ప్రాంతముల ప్రజలు, గూడ నన రూపమునను ధాన్యరూపమునను వస్తురూపమునను గూడ నీసంఘములకు విరివిగ విరాళముల నంపి తమ ధర్మమును నిర్వహించెదరని ఆశించెదము.

తుపాను వలన, నీ తాలూకాలలోని ప్రజలు ఇంట్లు కూలి నిరాశ్రయులై పోవుటయే గాక పంటలు పశువులను గూడ చాలవరకు గోల్పోయిరి. అసలే, ఈ ప్రాంతములలో క్షామము పిలచిన పల్కుచుండును. అట్టి స్థితిలో ఈ సత్సరపుపంట నాశనమైపోవుచో, రాబోవువత్సరమంతయు ప్రజలెటు జీవించుటో దెలియదు. పశువులలో చాలభాగము హతమై పోవుట వలన కొత్త వ్యవసాయ కార్యములు గూడ కష్టమగును. ఇట్టిస్థితిలో ప్రభుత్వమువారీప్రాంతముల కీవత్సరమునకు శిస్తులరిమిషను నొసగియు, తకావీ శాసనముక్రింద విశేషముగ రైతులకు ఋణసౌకర్యము లొసగియు తోడ్పడెదరని నమ్మెదము. గృహములనిర్మించుకొనుట కవసరమగు కలపను గూడ అడవులనుండి ఉచితముగ దెచ్చుకొనుటకు ప్రభుత్వమువారుచితముగ నొసగవచ్చును. జమీందారులు గూడ ఇట్టి సౌకర్యములనే యొసగవలెనని ప్రభుత్వమువారు గోరవచ్చును ప్రస్తుత మీప్రాంతములయందు పర్యటన మొనర్చుచున్న రెవిన్యూ బోర్డు సభ్యుడీ విషయమై ప్రభుత్వమునకు తగు సూచనల గావించునని నమ్మెదము.

ఆహారవిషయం చర్చ

కాంగ్రెసుపార్టీ ప్రభుత్వం మార్పుకోరును

(మా ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, నవంబరు 10:—

కాంగ్రెసుశాసనసభయందున్న కాంగ్రెసు పార్టీసభ్యులు యిపుడున్న 12 మంది ఏకమై సభ్యత్వము నుస్వీకరింపరు, 12 వ తేదీన శ్రీ వత్సవగారు ప్రతిపాదించు ఆహారసమస్య తీర్మానమునకు సవరణలేమియు ప్రతిపాదించరు. చర్చయందు పాల్గొని జాతీయప్రభుత్వం స్థాపిస్తేగాని ఆహారసమస్య పరిష్కారం కాదని చెప్పదలచిరి.

ముస్లిములీగువారును, నేమనలిస్టు పార్టీవారును రాయలుకమిషను విచారణ కోరుచు సవరణ ప్రతిపాదింతురు. యూరోపియనులు అట్టి విచారణ ప్రస్తుతం బెంగాలు పరిస్థితులలో సాధ్యం కాదనుకొనుచున్నారు. ప్రభుత్వంవారు రాయలు కమిషను విచారణకు అంగీకరించుటలో గా, కమిటీ విచారింపవలసిన అంశములను వివరంగా నిర్ణయించమని అసెంబ్లీని కోరుదురని తెలియుచున్నది. సవరణలు యోచించుటకు పార్టీ నాయకులు నేడు సమావేశమగుచున్నారు.

కరువు భత్యాల సంఘం

కరువు భత్యాలనూర్చి విచారింప నియమింపబడిన ఉపసంఘమునందు అధ్యక్షులు గ్రిగరుగారు, సర్ శ్రీరాము పాండ్లీగారు (సం॥ రా॥) సర్ జార్జిమార్టను, జమ్నాదాసు మెహతా, బంకిం ముఖర్జీ, బ్రీస్లీ (మదరాసు) రేగిగారు (నాగపూరు) సభ్యులుగ నుందురు. మొదటి సభ 15 వ తేదీ జరుగును.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, నవంబరు 10:—

ఎస్. శ్రీనివాసాచార్యగారు, కోయంబత్తూరు అసిస్టెంటు లెక్చరరుగ నియమింపబడిరి.

ఆర్. రాజగోపాలయ్యరుగారు అనంతపూరు జిల్లా జడ్జిగ నియమింపబడిరి. సి. భాస్కర రెడ్డిగారు సెలవు తీసుకొనిరి.

ఎం. వరదరాజులు నాయుడుగారు, కార్పొరేషను కమిషనరు పేర్పనలు అసిస్టెంటుగ 6 నెలలు సెలవొసంగబడిరి.

రాకపోకలు

పిఠాపురం మహారాజాగారు, పిఠాపురంనకు, జె. ఎ. పింటోగారు కడపకునకు, రా. బ., యస్. గ్రబుగారు కాలికటునకు, డి. బ., బి. వి. త్రిహరిరావు నాయుడుగారు తిరుపతికి నిన్న వెళ్లిరి.

ఎమెరీతప్పు లెక్కలకు ఆధారమైన దేది?

ఎసెంబ్లీలో ఆహార సమస్యపై ప్రశ్న పరంపర

ప్రభుత్వసభ్యుల సమాధానాలు

ఢిల్లీ, నవంబరు 9:—

ఇండియాప్రభుత్వపు ఆహారశాఖాసభ్యులు సర్ జే. పి. శ్రీవత్సవగారు ఢిల్లీ అసెంబ్లీసభలో సభ్యులడిగిన ప్రశ్నలకు జవాబుగా యిట్లు చెప్పిరి:—

ఇండియాకు 6 నావలమీద ఆహారపదార్థముల విదేశాలనుండి వచ్చాయి. సుమారు వరకి 30 వేల టన్నుల సరుకు ఉంటుంది ఇంకా కొంతసరకు వస్తోంది. ఇండియాకు సమతిమైన గోధుమల దిగుమతిరేటు చాలా తక్కువగానే ఉంది.

ఆహారవిషయములనుగూర్చి సభ్యుల తీర్మానములను ప్రతిపాదించకుండా ఉండేటట్లయితే, యీవిషయములను చర్చించుటకు మూడురోజులుకూడా ప్రత్యేకిస్తానని శ్రీ వత్సవగారు అన్నారు.

అమెరీచెప్పిన తప్పు లెక్కలు

బెంగాలులో తిండిలేక వారానికి వెయ్యిమంది చొప్పున మరణిస్తున్నారని ఇండియా కార్యదర్శియగు అమెరీగారు కామన్సుసభలో అన్నారు. ఇండియా గవర్నమెంటు సప్లయి చేసిన సంజాయిషీలను ఆధారప్రమాణంగా స్వీకరించి అమెరీగారు యీమాటలన్నారా? అని నియోగిగారు ఢిల్లీ అసెంబ్లీసభలో అడిగారు.

ఆప్రశ్నకు ప్రత్యుత్తరంగా సర్. జ్వాలాప్రసాదు శ్రీవత్సవాగారు ఇట్లు అన్నారు ఇండియా గవర్నమెంటువారు ఇండియా కార్యదర్శికి సంగతి సందర్భములను తెలియజేస్తూనే ఉన్నారు. కాని మేము తెలియజేసిన విషయములనే ఆధార ప్రమాణంగా స్వీకరించి అమెరీగారు యీమాట అన్నారో లేదో మాకు తెలియదు. ప్రతివాదంచే ఇండియాప్రభుత్వం లండనుకు టెలిగ్రాములను పంపిస్తూనేఉంది

నియోగిగారు ఈ టెలిగ్రాములు కాకుండా ఇంగ్లండులోని బ్రిటిష్ ప్రభుత్వానికి యితరవిధములుగా ఇక్కడి విషయాలు తెలియగలవా?

సర్ జ్వాలాప్రసాదుగారు:— ఆప్రశ్న ఇండియా కార్యదర్శినే అడగండి?

నియోగిగారు:— ఆహారవస్తువుల పరిస్థితులనుగూర్చి ప్రకటింపబడిన ప్రభుత్వ శ్వేతపత్రముయొక్క ప్రతిని మీరు సప్లయి చేయగలరా?

జ్వాలాప్రసాదుగారు:— అది మాకింకా చేరలేదు. నేను దానిని చూడలేదు.

నియోగి:— ఇండియా గవర్నమెంటువారు సప్లయిచేసిన విషయవివరములనే ఆధారంగా స్వీకరించి ఆశ్వేతపత్రాన్ని బ్రిటిష ప్రభుత్వము తయారుచేసిందా?

జ్వాలాప్రసాదుగారు:—ఆ మాట నేను నిశ్చయంగా చెప్పలేను.

నియోగి:—ఆ శ్వేతపత్రమును తయారు చేయుటలో ఇండియా గవర్నమెంటుతో ఇంగ్లాండు గవర్నమెంటు సంప్రతించలేదని భావించవలసిన దేనా?

జ్వాలాప్రసాదు:—ఇండియా గవర్నమెంటువారు పంపుచుండిన టెలిగ్రాములను ఆధారంగా తీసికొని ఇంగ్లండు ప్రభుత్వం యీ శ్వేతపత్రమును తయారుచేసి యుండవచ్చును. కాని నేను ఆ మాట నిశ్చయంగా చెప్పలేను.

నియోగి:—తిండిలేక చనిపోయినవారి సంఖ్య వివరములను ఇంగ్లండుకు తెలియజేసేముందు ఆ సంఖ్యా వివరములను ఇండియా ప్రభుత్వపు హోంమెంబరు చూచినాడా?

జవాబు:—లేదు.

ప్రశ్న:—అట్లయినచో నిజపరిస్థితులను గప్పి పుచ్చి నాటకమాడిన దేమయి లేదని మీ రెట్లా అన్నారు? (సభలో నవ్వు).

మనదేశానికి ఆహారశాఖా ప్రవీణులు విదేశంనుంచి రావాలి

సర్దారు మంగళసింగుగారు:—ఆహారశాస్త్రంలో ప్రవీణులైనవారు అరడజనుమంది యీ దేశానికి దిగుమతి అవుకున్నారట నిజమేనా?

సర్ జ్వాలాప్రసాదుగారు:—ఇప్పుడు ఎవరినీ దిగుమతి చెయ్యడం లేదు.

సర్దారు మంగళసింగుగారు:—ఎప్పుడు వారిని దిగుమతి చేస్తారు? (సభలో నవ్వు)

ఒకసభ్యుడు:—"ఇప్పుడు" అంటే మీ అర్థమేమిటి?

సర్ జ్వాలాప్రసాదుగారు:—ఈ ఘడియలో అని అర్థం.

రంగయ్య నాయుడుగారులు - ఇండియాలో ఆహారశాస్త్ర ప్రవీణులు ఎవరైనా ఉన్నారా?

జ్వాలాప్రసాదుగారు- యీ సభలో ఉన్న సభ్యులందరూ ఆహారశాస్త్రప్రవీణులనే నా అభిప్రాయం.

బెంగాలుకు కావలసిన ఆహారవస్తువుల లెక్క ప్రమాణములు

చటోపాధ్యాయగారడిగిన ప్రశ్నకు జవాబుగా ఆహారశాఖాసభ్యుడు యీ విధంగా అన్నాడు-

బెంగాలులో పౌరజనసంఖ్య 6 కోట్లు 80 లక్షలు. వీరుగాక సైనికులు ఎందరున్నారో తెలియచేయడానికి వీలులేదు. ప్రజలకు మాత్రం యీ క్రిందివిధంగా ధాన్యాల సప్లయి కావాలి. 39 లక్షల టన్నులబియ్యం, 21 వేల టన్నుల గోధుమలు, 2 వేల టన్నుల జొన్నలు కావాలి.

బెంగాలురాష్ట్రంలో ఉన్న ధాన్యం సరకుగాక లోటుగా కన్పించేది 4½ లక్షల టన్నుల బియ్యం, 1 లక్ష 12 వేల టన్నుల గోధుమలు, 2 వేల టన్నుల జొన్నలు, 1943 ఏప్రెలునెల మొదలు సెప్టెంబరువరకు గడచిన 6 మాసాలలో బయటిప్రాంతాల నుంచి బెంగాలు రాష్ట్రానికి 2 లక్షల 4 వేల టన్నులబియ్యం సప్లయి చేయబడెను. (స్వేచ్ఛగా అంతర్రాష్ట్రీయ రవాణాలు జరిగినకాలంలో సప్లయి అయిన సరుకు అది.)

గోధుమలలో తయారైన సరకులు 1 లక్ష 87 వేల టన్నులున్నూ, 48,500 టన్నుల జొన్నలున్నూ సప్లయి అయినాయి.

నియోగి:—దిక్కులేని జనానికి కొలప్రమాణంగా సప్లయి చేయబడుతున్న గంజి జావతో ఒక పెద్దసైజు ఎలుకకూడా బ్రతుకలేదు. అని శాస్త్రప్రవీణులు తమ అభిప్రాయం తెలియజేశారనే విషయం మీరు గమనించారా? (సభలో నవ్వు)

జ్వాలాప్రసాదుగారు:— కొందరి అభిప్రాయం అది కావచ్చు. నేను కలకత్తాకు వెళ్లినప్పుడు, ఆ దీనజనానికి పడ్డింపబడేజావ వారికి చాలునని నాతో అన్నారు. కొన్నిసందర్భాలలో కావలసినదానికంటె ఎక్కువగానే ఉన్నదన్నారు.

నియోగిగారు:— ఆహారశాఖా సభ్యులైన మీరు ఆ జావతాగితే ఎంత పుష్టిగా ఉంటారో పరీక్షించి చూస్తారా?

(సభలో నవ్వు)

ఆహార విషయక సభలు

ఆహారవిషయకసభలకు ఎందరు హాజరైనారు? ఢిల్లీలో ఆహారవస్తువుల సప్లయి గ్గించడానికి వారెంతవరకు బాధ్యులు? (సభలో నవ్వు) అని పండిత యల్. కే మైత్రగారు అడిగితే సభలో అంతా నవ్వారు

అబ్దుల్‌రషీదు చౌదరీగారు:—ఆహారవస్తువ్యాపారంలో అధికలాభాలు గడిస్తున్న అసాములు గాని, వారి తరఫు వారుగాని ఆహారవిషయకసభలో ప్రతినిధులు హాజరైనమాట నిజమేనా?

జ్వాలాప్రసాదు:—అది నాకొక కొత్త విషయంగా ఉంది.

బోసుగారి సైన్యము

అసెంబ్లీలో ప్రభుత్వ సభ్యుని జవాబు

ఢిల్లీ, నవంబరు 9:—

"ఎక్కువగ సుభాషుచంద్రబోసుగారి సహాయంతో భారతసైన్యం ఒక జపానువారికి సహాయం చేయుటకు ప్రయత్నం జరిగిన దనుకొనుటకు వీలుగా శత్రువుల లేఖలు వినవచ్చుచున్నవి."

అని సర్ జెఫ్రీనాట్లు మాక్స్వెలుగారు అసెంబ్లీలో సర్దారు మంగళసింగుగారికి జబాబుగా చెప్పిరి. "తమవద్ద ఖైదుచేయబడిన యుద్ధఖైదీలచేత అంతర్జాతీయ న్యాయశాస్త్రానికి విరుద్ధంగా పనిచేయించుచున్నారని యిటీవల తప్పించుకు వచ్చినవారివల్ల తెలియుచున్నది. బహుశా త్వరలో తెలిపిన సైన్యంలో అట్లు బలవంతంగా చేర్చబడిన భారతీయు లుండియుందురు."

ఈపని చేసినందుకేగా భారతీయసైనికులకు పింఛనులు నిలిపేస్తామని ప్రకటించిరి అని టి. టి. కృష్ణమాచారిగారు ప్రశ్నించిరి. మాక్స్వెలుగారు జబాబుకి వ్యవధి కోరిరి.

హిట్లర్ ప్రసంగం

(1-వ పేజి తరువాయి)

పెట్టి పెట్టి వున్నది. ఇది జర్మనీ నేతల దూరదృష్టిలోచక్కనో, బలహీనస్థితికి చిహ్నమో ముందుముందు తెలియగలదు. వర్షాకాలం, క్షామం, దీర్ఘయుద్ధం, బాంబులదెబ్బ ఈ జెదరింపులకు జర్మనులు భయపడరు.

1943 నవంబరు 1818 నవంబరుకాదట

"ఈసర్వాయంసైతం యుద్ధం మునుపటివలె అంతంకావడం అసంభవం. ఎంతకాలానికైనా జర్మనులు పోరు సల్పగలరు మొదటిప్రపంచయుద్ధంవలెనే ఈసారికూడా సంగ్రామంలో ముఖ్యంగా ఇంగ్లండుసూత్రధారి కొందరి భావన. ఇది ఏదో సామెత చెప్పినట్లున్నది. కోడిపిల్లలు, బాతుపిల్లలు కలిసి 'నీ మీదకు మేమెన్నడూ దూకము' అని గుంటనక్కకు వాగ్దాన మిచ్చినట్లుగా లేదా?"

మిమ్మట ఇటలీసంగతి ప్రస్తావిస్తూ హిట్లర్ యిలా అన్నాడట:—

"ఇటలీగాజు కుటుంబం చేసినదోషం తర్వాత, మళ్లీ అక్కడి పరిస్థితి పదిలపడినది. యిక ఇప్పుడు మిత్రబలాలు దండు విడువదలచిందంటే నాకాలం అధికంగా అవసరం. శత్రుబలాలలో చీలిక తప్పదు. ఏకత్వంలో మిత్రబలాలు పనిచేయలేవు. దెబ్బకు దెబ్బ మళ్లీ మనం తీయగలము."

భారత శాసనసభ:

ధరలకు స్థిరత్వ మేర్పరుప వలెను

ముస్లిం లీగు పార్టీ తీర్మానమునకు ప్రభుత్వమువారి ఆమోదము

అర్థికసభ్యుని వాగ్దానము

న్యూఢిల్లీ, నవంబరు 9:—

'యుద్ధ ప్రయత్నమును నిర్వహించుటకుగాను సివిలియనుప్రజల కవసరమగు వస్తువులను సమృద్ధిగా సరఫరా చేయవలసిన సమయము వచ్చినది. యుద్ధ ప్రయత్నమునకు అంతరాయము కలిగినప్పటికిని యిట్టి ప్రయత్నమిప్పుడు గావింపవలసియున్నది. సివిలియనుప్రజలకు కావలసిన వస్తువుల ఉత్పత్తి నభివృద్ధిపరుచుటకు ప్రభుత్వమువారు నిరంతరముగా కృషిచేయుచున్నారు. అని ధరలకు స్థిరత్వ మేర్పరుచు విషయమై ముస్లిమ్‌లీగు పార్టీవారు ప్రతిపాదించిన తీర్మానము నంగీకరించుచు నేడు భారత ఎసెంబ్లీలో ఆర్థికసభ్యుడగు సర్ జర్మీ రెయిస్ మెనుగారు చెప్పిరి.

ప్రభుత్వమువారు తమ ద్రవ్య చలామణి విధానమును మార్చుకొనవలెననియు, బ్యాంకు డిపాజిటులకు స్థిరత్వ మేర్పరుచుటకంటె, ధరలకు స్థిరత్వ మేర్పరుచు విషయమై ప్రభుత్వమువారు యెక్కువ శ్రద్ధవహించవలెననియు గత సమావేశములో డా॥ జయుద్దీన్ అహమ్మద్ గారు ప్రతిపాదించిన తీర్మానముపై సభవారు నేడు చర్చ జరిపిరి.

విపరీత నోట్లచలామణియే దుస్థితికి కారణము

తీర్మానమును సమర్థించుచు జమ్నాదాసు మెహతాగారిట్లు చెప్పిరి:—

దేశమునందలి ఆకలిబాధకు విపరీత నోట్ల చలామణియే కారణము. నోట్ల చలామణి స్థగించుటయు, లాభాలు తీయువారిపై గట్టిచర్యలు గైకొనుటయు అవసరము.

వెట్టిబళ్లను కొనవలెను

డా॥ పి. ఎన్. బెనర్జీగారిట్లు చెప్పిరి:-

ప్రజలకు కావలసిన వస్తువుల ఉత్పత్తి హెచ్చించి, వానిని ప్రజల కందజేయుట ముఖ్యము. ఇందువల్ల ధరలు తగ్గును. దేశమునందలి పెట్టుబళ్లను కొనుటకు ప్రభుత్వం నిలువలలో కొంతభాగమును వినియోగింపవలెను. ఇందువిషయమై ప్రభుత్వమువారు చర్య గైకొన్నందుకు సంతోషించుచున్నాను. కాని ఈ చర్యలు చాలవు.

ప్రభుత్వ ప్రయత్నముల వివరణ

వాణిజ్య, పారిశ్రామిక, సివిల్ సప్లయి శాఖసభ్యుడగు సర్ అజీజుల్ హాక్కుగారిట్లు చెప్పిరి:—

"ప్రభుత్వమువారు బట్టలధరలను తగ్గింపగలిగిరి. ఆరుమాసముల క్రిందట బట్టలసమస్య చాలా క్లిష్టముగా నుండెను. ఆహారసమస్య నే డేస్థితిలో నున్నదో ఆస్థితిలో నుండెను ప్రభుత్వచర్యలవల్ల ఈ దుస్థితి తొలగినది చాలాసరుకు వెలుపలికి వచ్చుటచే ప్రస్తుతపరుకును అమ్ముటకు యింకా రెండుమాసములు యెక్కువగడువు నిచ్చితిమి. ఒక సంవత్సరములో జరిగిన ఉత్పత్తి మాసములలో అమ్మ వీలులేదని కనుగొనుటచే గడువు రెండునెలలు పెంచితిమి.

స్టాండర్డుక్లాసు

గత రెండుమాసములలో 21 కోట్ల 80 లక్షల గజముల స్టాండర్డుగుడ్డ వివిధ రాష్ట్రములకు, సంస్థానములకు సరఫరా అయ్యెను. ఈ సంవత్సరములోగా విడుదల చేయవలసిన పాతగుడ్డ రాష్ట్రములలోను సంస్థానములలోను కొంత కలదు. ఇది, అది లభించి ప్రతిగతులను యింకను చక్కజేయుటకు తోడ్పడును. సంవత్సరమునకు 200 కోట్ల గజముల స్టాండర్డుగుడ్డ తయారు చేయగలిగితిమి. ముందు ఆరుమాసములకు 100 కోట్ల గజముల గుడ్డకు ఆర్డరు లిచ్చియున్నాము. చేనుగ్గ పరిశ్రమ విషయమై విచారించుటకు ఈ మాసాంతమున మద్రాసులో నొక సభ జరుగును."

తీర్మానమునకు సవరణ

ఖాదరీ మహమ్మద్ హుస్సేనుగారు తీర్మానమునకు సవరణ ప్రతిపాదించిరి. "దేశాభ్యుదయము ధరల స్థిరత్వము పైనాధారపడి యుండును గనుక, ప్రభుత్వమువారి ఆర్థిక విధానములో ధరలకు స్థిరత్వ మేర్పరచు పని ప్రథమ స్థానము నలంకరింపవలెను." అని సవరింపబడిన తీర్మానము కోరుచున్నది.

సర్ జయుద్దీనుగారు సవరణను అంగీకరించిరి.

సర్ జెఫ్రీ రెయిస్ మెను

సవరింపబడిన తీర్మానము నంగీకరించుచు ఆర్థిక సభ్యుడగు సర్ జర్మీ రెయిస్ మెనుగారిట్లు చెప్పిరి:—

ప్రభుత్వబుణములు పడ్డీరేటు విషయమై ప్రభుత్వమువారి విధానము నిశ్చితమైనదిగాను, బుద్ధిపూర్వకమైనదిగాను వున్నది. దివర కవకంటుండి చూచి పడ్డీ విధానమును భిన్నముగా చేయు నుద్దేశము ప్రభుత్వమువారికి లేదు. ఈ విధానము కొంచెము తీవ్రముగా విమర్శించి నప్పటికి దేశమునందలి అధికసంఖ్యాకులు ఈ పద్ధతికి అనుకూలముగా నున్నారు.

భారతదేశము చేసిన త్యాగము

సరుకుల రూపమునను, సర్వీసుల రూపమునను భారతదేశము చేసిన సహాయము విషయమై జమ్నాదాసు మెహతాగారు తెలిసిన లెక్కలు సరియైనవికావు లెక్కలను యథాతథముగా తెలుపుటకు మెహతాగారు ప్రయత్నింతురని ఆశించుచున్నాను. ఎనను భారతదేశము వస్తురూపమునను, సర్వీసులరూపమునను విస్తారముగా సహాయము చేసులేదని నేను వాదించుట లేదు. ఇట్టి సహాయము భారతదేశము చేసెను. ఇందువల్ల చాలాద్రవ్యము వచ్చుచున్నది. ఈ ద్రవ్యమును మనము ఉపయోగించుకొన లేకున్నాము. సివిలియనులు ఉపయోగించుకొన దగిన సరుకులు, సర్వీసులు లేనివి. ద్రవ్యము పెరిగినది పన్నుల మూలకముగాను బుణముల మూలకముగాను చలామణిలో నున్న ద్రవ్యమును త్గ్గించుటయు, ప్రజలు ఉపయోగించు కొనదగ్గ సరుకుల ఉత్పత్తి హెచ్చించుటయు ఎందుకు ప్రతిక్రియలు. ఇట్లు చేయ వీలులేనిచో ధరలను కంట్రోలుచేయ ప్రయత్నింపవలెను.

ఆహారవిషయమై రాయలుకమీషను

ఢిల్లీ అసెంబ్లీలో తీర్మానం ప్రతిపాదిస్తారు

దేశంలోని ఆహారవస్తువుల గూర్చిన సమస్యలను పరిశీలించుటకోసం రాయలు కమీషనును నియమించవలెనని కోరుతూ, ఆహారవిషయాలచర్చ అసెంబ్లీలో జరగబోవునప్పుడు తీర్మానమొకటి ప్రతిపాదించవలెనని ఆలోచన జరుగుతోంది. అట్టి తీర్మానమును ఇంగ్లండు ప్రభుత్వానికి ఇండియా గవర్నమెంటు నివేదించవలెనని ఆతీర్మానంలో కోరెదరు. ఈ తీర్మాన ప్రతిపాదనకు ప్రభుత్వ ప్రతికూలపక్షులందరూ అనుకూలంగా నేయున్నారు. బెంగాలు హిందూమహాసభకూడా అట్టిదేవీర్పాటు కావలెననికోరింది.

ఈ తీర్మానమునకు ముహాయిదా తియారు చెయ్యడానికి రేపు ముస్లింలీగు నాయకులు స్వతంత్రపక్షమువారు జాతీయపక్షమువారు యూరోపియను గ్రూపువారు కాంగ్రెసు పార్టీతరఫు మాట్లాడేవారు కలిసి సమాలోచనచేస్తారు.

ఆహారవస్తు సరఫరాల విషయమైన చర్చ జరుగవలెనని కోరుచు సభలో జ్వాలాప్రసాదుగారు తీర్మానం ప్రతిపాదించినప్పుడు దానికి సవరణ తీర్మానంగా వీరు యీ రాయలు కమీషను నియామకం కోరుచు మరొక తీర్మానం ప్రతిపాదిస్తారు.

ఆహారసమస్యా చర్చను పక్రవారం నాడు ప్రారంభించి, తిరిగి సోమవారం మంగళవారం జరుపుటకంటె సోమవారం మంగళవారం, బుధవారం ఏకదాటిని జరుపుట మంచిదని సభ్యులు కోరుచున్నారు.

ఆహారపరిస్థితులగూర్చి బ్రిటిషు ప్రభుత్వము ప్రకటించిన శ్వేతపత్రముయొక్క ప్రతులు అసెంబ్లీమెంబర్లకు రెండు మూడు రోజులలో సప్లయిచేస్తారని తెలుస్తోంది.

అమృతబజారు పత్రికకు విధించిన ఆంక్ష

దేశంలోని అన్ని పత్రికలకూ ఎందుకు?

ఢిల్లీ, నవంబరు 9 —

బెంగాలులోని ఆర్థిక దుస్థితిని గూర్చిన వరాలు గాని ఆహారవస్తువుల సప్లయిలను గూర్చిన కొగితాలుగాని ఏవిన్నీ అమృతబజారుపత్రికలో ప్రకటింపరాదు అపత్రికకు బెంగాలుగవర్నరు ఆంక్ష విధించాడు. బెంగాలు రాష్ట్రంలో గాక, ఇతర ప్రాంతాలలో ఉన్న పత్రికలలో సదరు ఆంక్ష ఉత్తరువును ప్రకటించరాదని ఫ్రీప్రెస్ పత్రికాధిపతియైనజరు ఉత్తర్వు చేశాడు. ఈ ఉత్తర్వును గూర్చి ఢిల్లీ అసెంబ్లీ సభలో చర్చించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుచూ సర్ అబ్దుల్ గజ్నవీగారొక జరూరు తీర్మానం ప్రతిపాదింప ప్రయత్నించిరి. అమృతబజారుపత్రికపై విధించిన ఆంక్ష బెంగాలురాష్ట్రానికి మాత్రమే సంబంధించినదైయున్నది. కాబట్టి భారతదేశమంతటా దీనిని వర్తింపజేయడం అనవసరం. ఈవిషయమై ఫ్రీప్రెస్ అధ్వయి జరుకు సర్ అబ్దుల్ గజ్నవీగారు వ్రాశారు.

సర్ సుల్తాను అహమ్మదుగారు ఇలా సమాధానమిచ్చారు:—అటువంటి ఉత్తరవును జారీచేయనేలేదు. కాబట్టి యీ తీర్మానం పనికిరాదు.

ఒక సభ్యుడు:—అటువంటి సలహా యేదైనా ఫ్రీప్రెస్ అధ్వయి జరుగారు యిచ్చారా?

అధ్యక్షుడు తీర్మానం సక్రమమైనది కాదని త్రోసివేశాడు.

"లివర్పూల్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

శ్రీకాకుళం తుపాను

(1 వ పేజి తరువాయి)

నగరం సబుకలక్టరుగార్లు తుపాను పెట్టిన ఈ దివిజనకు వెంటనే 14 వేగన్లు బియ్యం పంపినందులకు అభినందించుచూ యిటులనే వచ్చే డిశంబరు నెలలో కూడా పంపగోరుచూ తీర్మానించడమైనది.

కలెక్టరుగారి ప్రసంగం

అధ్యక్షులు శ్రీ డి. జే. సి. క్రొలి ఐ సి యస్ గారు తుపాను పెట్టిన నాటి రాత్రి నండియూ, ఈ పట్టణ తుపాను బాధితులకు హైస్కూలు భవనములో యితర స్కూళ్లు తెలదాకొనుటకు యిచ్చినందులకు, అట్టి వారికి భోజనమ్ము 4 దినములు పెట్టిన విషయములో సహాయపడినవారికి 48 గంటలలో పట్టణములోని నష్టమైన యిండ్లు నష్టపరిమితి, నివసించు జనులు, మొ॥ అంశములను హైస్కూలు, ఎలిమెంటరీ స్కూళ్లు, జుడిషియలు, రెవిన్యూ ఉద్యోగస్థుల సహాయముతో లెక్కలను సేకరించి 5 తేదీ నండి లేమనింగ అమలు జరుపుటకు సహాయపడినందులకు వారి నభినందించిరి.

ఇటువంటి విపరీతములు కలిగినపుడు పత్రికల సహాయము అత్యవసరము. వార్తలను విలేఖరులు పంటవెంటనే ప్రచురింపజేసి తగిన పబ్లిసిటీయిచ్చి మనకు సహాయపడవలెనని కోరిరి అట్లే మన మదరాసుప్రభుత్వము యిందువిషయమై తగు సహాయములు చేయవలెనని చెప్పిరి

నరసన్నపేట, పెక్కలి, పాతపట్నం తాలూకాలలో సంచారముచేసి చూడగా యీ తాలూకాకే హెచ్చు నష్టము గలిగినదనిపించినదనిన్నీ, ప్రభుత్వమువారిచే మ్యూనిసిపాలిటీకిన్ని దినిజనులాని నష్టబాధితులకున్ను సహాయము చేయుటకై విరాళము యిప్పించుటకు వీలయినంతవరకు పూర్తిగా సహాయము చేతననియు, శ్రీ ప్రభుత్వమువారికి అట్లు సిఫారసుచేతుననియు, గృహనిర్మాణ సమస్య యీ వరిపంట అనంతరము చౌప్ప కంట్రోలు విధముగా ఏర్పాటు చేయబడు నేమోననియు, బియ్యము శే 1 కి 5 అణాలనుండి 4 అణాలకు కొద్ది కాలములో తగ్గించబడుననియు, ఘనతరహించిన శ్రీ గవర్నరుగారు రాబోవు నెల 8 వ తేదీ వచ్చు సరికి యీ కష్టము లన్నియు మరిచి ఉత్సాహవంతులుగా నుండెదరని యూహించుచున్నట్లుగా చెప్పిరి. అంతట సభి ముగిసెను.

ఉత్తర విశాఖజిల్లాలో గాలివాన

శ్రీకాకుళం, నవంబరు 6:— ఇచ్ఛాపురం తాలూకాలో కొంతభాగమున్నూ పెక్కలి, పాతపట్నం, నరసన్నపేట, శ్రీకాకుళం, పాలకొండ, చీపురుపల్లి తాలూకాలకు 31-10-48 తేదీన పెట్టిన గాలివానకు విపరీతమైన నష్టము - వాటిల్లినది గాగావలిసిది. బాగాధార భూములుకూడా పవాహములవలన గాలివానవలన మంపుడై పరిశుంటకు చాలవరకు నష్టమయ్యెను. ఈ జిల్లాలోనున్న తాలూకాల తహసీల్దారులు, సబ్ కలెక్టరు శ్రీ క్రాలీగారు గత నాలుగయిదు దినములుగా వారివారి తాలూకాలలో గ్రామములకుపోయి నష్టములను విచారించిరి. ప్రతి తాలూకాలోను ప్రజలు గృహములను పశువులను ఆహారధాన్యములను గృహసామగ్రియలోల్పోవుటచే నిర్జీవనులవలె కాన్పించుచున్నారు. అన్ని గ్రామాలు కళావిహీనము అగుచు కాన్పించుచున్నవి. తినుతిండి కట్టుట్ట నివసించుగృహములేక అనేకులు బాధపడుచున్నారు. పాలకొండలోనూ శ్రీకాకుళములోనూ బియ్యము లేమనింగ అమలు జరుగుచున్నను తృప్తికరముగా భుజించుటకు చాలకున్నది.

శ్రీకాకుళములో బియ్యమందిపోలు

శ్రీకాకుళం పట్నములో వివిధ వార్డులం 24 డిపోలను యేర్పరచి అందు లేమన కార్డు నిష్టముమీద శే 1 కి రు 0-5-0 చొ॥ బియ్యము యిచ్చుచున్నారు దినమునకు సరిపికి ½ శే ప్రాప్తిని 15 సం॥ లోపువారికి ¼ శేరును 5 తేదీ నుండి యిచ్చుచున్నారు. ఇందువలన బ్లాక్ మార్కెటు చచ్చినది.

ప్రేమసమాజమువారి కృషి

ఈమధ్యనే కరువు బాధితులకు అన్నసత్రమును స్థాపించిన శ్రీకాకుళం ప్రేమసమాజమువారు గాలివాన మరుచటిదినమునుండి గాలివానబాధితులకు భోజనము పెట్టిన సందర్భములో ప్రభుత్వమువారికి తన మనః సహాయములు చేసిరి. 4 దినములు సూప్ 1700 లు ఖర్చు అయినది 68 బస్తాలు బర్చయినవి. సుమారు ది 1 కి 5000 మంది ప్రతిదినము భుజించిరి. శ్రీ దంతులూరి సత్యనారాయణరాజుగారు గుజరాతీ పేటలో రోజూ 500 మందికి అన్నము పెట్టిరి.

పట్నములోనున్న పబ్లికు బిల్డింగులలో నున్న స్కూళ్లు కొంతవరకు పాడయినందున ఆ డిస్టిలిండ్లలో నున్న స్కూళ్లు వాలవరకు పాడగుటచేతనూ యింతవరకు మూసివేయబడినవి.

మ్యునిసిపాలిటీవారి కృషి

శ్రీకాకుళం టవున్లో ప్రతి వీధి యందనెట్లు, యిండ్లు పైకప్పులు, గడ్డి కుప్పలుగా పడినందున క్రొల్లి అంటువ్యాధులు చెలరేగకుండ చేయుటకు స్కావెంజర్లు స్ప్రేకునుండి పూస్పించి అదనముగా బత్తెము లిచ్చి తీసివేయించిరి.

రివెన్యూబోర్డు మెంబరు రాక

మదరాసుప్రభుత్వ ప్రధాన రెవెన్యూ బోర్డు మెంబరు, పామిను కమిషనరు అయిన శ్రీ ఇ. సి. వుడ్, ఐ. సి. యస్. గారు 5 వ తేదీ మెయిలులో శ్రీకాకుళముపట్నమునకు వచ్చి నేటి ఉదయమున కళింగపట్నము వైపు గారవకరకును పిమ్మట బూరవిల్లి సింగపురం మీదుగా వరి వ్యవసాయభాగములను చూచుకొనుచూ శ్రీకాకుళం చేరినదారిలో కొన్ని గ్రామములనుచూచి గ్రామస్థులతో నష్టములనుగూర్చి తగు సహాయ మొసంగబడునని అభయ మొసంగిరి. మార్గమధ్యమున పలువెన్నలను నాడెముచేసి చూచిరి.

శ్రీకాకుళం పౌరుల విజ్ఞప్తి

మదరాసు రివిన్యూ బోర్డు మెంబరు ఇ. సి. వుడ్ గారు నిన్నటి దినము శ్రీకాకుళం వచ్చినపుడు శ్రీకాకుళం పౌరులు వారిని కలుసుకొని తుపానువల్ల నష్టపోయినటువంటి జీవులు తమ యిండ్లను కట్టుకొనుటకు గాను కనీసము రు 15 అయినా ప్రభుత్వము యివ్వవలెననియు, ఇండ్లు కట్టుకొనునామములను చవుకధరల్లో వారికి యిప్పించవలెననియు, డివిజనులో అంతటను బియ్యం పోళ్లు చవుకగా అమ్ముటకు డిపోలను పెట్టవలెననియు తెలుపుమని వారిని కోరగా సఫలమని కల్పించవలెననియు శ్రీకాకుళం మ్యూనిసిపాలిటీవారికి ప్రభుత్వము హెచ్చుగా విరాళము యివ్వునట్లుగా కోరిరి.

మెంబరుగారు సావధానముగా విని ప్రభుత్వము ప్రజలకు చేయవలసిన సహాయమును పూర్తిగా చేయునని చెప్పిరి.

డిస్ట్రిక్టు ట్రాఫిక్ కమర్షియలాఫీసరు గాలివానచే కలిగిన రైల్వేలైను చూచి పిమ్మట మామూలుగా రైళ్లు నడిపెను.

తుపాను నివారణ సంఘము

శ్రీకాకుళం, నవంబరు 8:— శ్రీకాకుళంపౌరులు నిన్నటిదినము శ్రీ పుల్లెల నీలాంబయ్య (పట్టిను ప్రొక్యూరు) గారి యింటిలో తుపాను నివారణసంఘమును ఏర్పరుచుటకుగాను ఒకసభ జరిపిరి. ఆసభకు రావుసాహెబు కోకా అప్పారావుగారు అధ్యక్షత వహించిరి. ఈ క్రిందివారు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడిరి. శ్రీ కోకా అప్పారావుగారు అధ్యక్షులు, పుల్లెల నీలారామయ్య, చల్లా నరసింహము, చట్టి చిన్నపూర్ణయ్యపంతులుగార్లుఉపాధ్యక్షులు. కనుమూరి సుబ్బారావుగారు కార్యదర్శి-పింతగింజ రాజేశ్వరరావు, బలిజేపల్లి నాగేశ్వరశాస్త్రి, బరాటు రవణయ్యశెట్టిగార్లు సహాయకార్యదర్శులు. ఇప్పిలి లక్ష్మీనారాయణ, పుప్పాల కామేశ్వరరావుగారలు కోశాధికార్లు.

వివిధగ్రామాలకు కలిగిన నష్టం

శ్రీకాకుళం ధాన్యమిల్లులు, వేరుశెనగ కాయలమిల్లులు అందు ముఖ్యముగ ఆజీజ మిల్ మిల్లులయొక్క పైభాగము కనుబడుచుండ యెగిరిపోయినవి.

సింగుపురం

శ్రీ బొంతా. అప్పారావుపంతులుగారు నేర్పరచిన సింగపురం ధాన్యమిల్లు నేడు మీ తుపానుకు యైనది. ముఖ్యముగా ఆ గ్రామములోయున్న 200 మంది చేతిపారిశ్రామికులకు యిండ్లు పైకప్పులెగిరిపోవడం కొన్నిపడి నేతి కుపకరించుబట్టలు గాలి రాపనిమట్టు నూలు పోబరుగా యున్నంతవరకు చెడినవి.

బొంతలకోడూరు

గాంధీమహాత్ముని జన్మదినోత్సవాల సందర్భమునను, జాతీయవారముల సందర్భమునను రాట్నపుపోటీలలో 200 నింబరు ఆకు దారమును తీయుటలో భారతదేశానికంతకు అపమాన ప్రజ్ఞకన్న బొంతలకోడూరు కేవలము సముద్రమంటియున్నదన హెచ్చుగా గాలివాన దెబ్బతినెను.

ఖద్దరు, పాట్నాలు, పరిశ్రమలన్నియు నాశనమైనవి. మురుపాక, ధర్మవరం, తాంవాడి కేశవరావుపాలెం, కుప్పిలి, ఆల్లీనగరం, పొందూరు, అంపోలు, శ్రీశ్రీకూర్మాంధ్ర, నరసన్నపేట, తిలారు, కరజాడ, దేవాది, చింతాడ, కణుగులవలస, బొడ్డుపల్లి, షేర్ మహమ్మద్ పురం, కింతలి, ఎచ్చెర్ల, బుడమూరు, సరుబుజ్జిలి, రామచంద్రపురం, కళింగపట్నం, మొదలగు యీ చుట్టుపట్ల గ్రామములలో నాన్యము, చోళ్లు, వేరుశెనగ నష్టపడెను

మ్యునిసిపల్ స్కూళ్లు తెరచుట తాటాకు సన్నెల్లె

హైస్కూలందు సుమారు 20 గదుల పైకప్పులు పూర్తిగుగల పూరిండ్లు నేల కూలినవి. గోడలు కూలినవి. ఆగస్టుమాసములో యిచ్చుకొన్ని పరకరామప్రతియై యుండెను దానిని పునః యీ మధ్యనే నిర్మించిరి. దినదినాభివృద్ధి గాంచిన యీ శ్రీకాకుళం పట్టణ మంతోబాటు యీ హైస్కూలు విద్యార్థుల సంఖ్య హైస్కూలు బిల్డింగుల సంఖ్య హెచ్చెను. యిప్పుడీ యిండ్లను పునః నిర్మించుటకు కొంతకాలము పట్టునని తలంచి యుమ్యునిసిపాలిటీవారు పెంకుటియిండ్లు కొన్ని తెప్పించి మరామతుచేయించుచున్నారు. అందు 4,5,6 ఫారములను 4,5 దినములలో ప్రారంభింతురు.

పెంకు గాలివానకు మందు 0-14 0 లు పేయి పుచ్చెను. ఇప్పుడు వేయి రు 5 లుగా వున్నది. పంటలు పండినదేగాని చౌప్పగడ్డి యా ప్రాంతములలో లభించదు. ఇనుగా అధమము 2 మూడు యూనిట్టు తుపానుబాధితులు తమతమ యిండ్లలో ఎండవానలను భరించవలసినదేనని బాధను తప్పించేటందుకు శ్రీ కలక్టరుగారు విజయనగరం, చీపురుపల్లి తాలూకాలలో (గాలివానకని) మన్న తాటికమ్మలు తెప్పించేయేర్పాట్లు చేయుచున్నారు.

మున్సిపాల్టీ నష్టములు రు 1,00,000

హైస్కూలు బిల్డింగులు, ఎలిమెంటరీ స్కూళ్లబిల్డింగులు, మార్కెట్టు, గోడౌన్సు, యివన్నియూ సుమారు 1 లక్ష రూపాయలనష్టము కలిగినది.

సబుకలక్టరు శ్రీ క్రాఫోర్డుగారు గాలివాన సమయమున తిన వంటయిల్లు ఆఫీసు రూములనుతప్ప మిగతా బంగాళాయంతయు ఆ చుట్టునున్న పూరియిండ్లలో యున్న తుపాను బాధితులకు యిచ్చిరి.

ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగునా?

యుద్ధాంతంవరకు ప్రస్తుత సభ్యవర్గమే ఉంటుందా?

ఢిల్లీ, నవంబరు 9:— ప్రస్తుతం ఉన్న ఢిల్లీ అసెంబ్లీ సభ్యవర్గం యథాప్రకారంగా యుద్ధాంతంవరకు ఉంటుందా? లేక దాని గడువు ముగియగానే క్రొత్త యెన్నికలు జరుగుతాయా? అని సర్దారు మంగళసింగు గారు నేడు ఢిల్లీ అసెంబ్లీలో అడిగితే ప్రభుత్వ సభ్యులగు సర్ సుల్తాన్ అహమ్మదుగారు ఇలా అన్నారు. సభాకాలపరిమితిని విస్తరించే అధికారం వైస్రాయి చేతిలో ఉంది. వారు యేందర్భంలో యేవిధంగా నిర్ణయిస్తారో నేనిప్పుడు ముందుగా చెప్పలేను.

చర్చిలు ప్రసంగం

(1 వ పేజి తరువాయి)

లమైతిమి. మన ప్రతినిధికి సహాయంగా అమెరికానుండి గట్టి లెక్కల పటుత్వముతో ఎగిరివచ్చిన జర్జర్డవము కౌన్సిల్ హాల్ చేరి సమ్యనులకు మన ఉభయదేశాల సంకల్పముద్దిని స్పష్టీకరించడం జరిగింది. సంభాషణలలో దాపరికం ఎంతమాత్రం లేకుండా, అంశములన్నీ చర్చజరిగినవి."

అట్లాంటిక్ వ్రణాళిక ఉపన్యాసనేతం వచ్చిందే!

మిత్రమండలి సభ్యులు పరస్పర విశ్వాసం కలిగి మెలగవలెనంటూ, చర్చిల్ ఇలా ఉపసంగించాడు.

"మన మహాద్దేశాలను మొదట అట్లాంటిక్ ప్రణాళికద్వారా వెల్లడి చేసినాము. తత్పశ్చాత్ మొన్నను మాస్కోనుండి నాల్గు రాజ్యాల ఒడంబడికద్వారా ప్రపంచశాంతికి పునాదులు గాగల సూత్రనిర్వచనం చేశాము. ఇటువంటి ప్రణాళికలతో మన ఆలోచనలు నింపివున్నవి."

ఏమరుపాటు తగదు

శత్రుశక్తిని సర్వత్రుంచేసి, ఏమరుపాటుకు లోనుగారాదని దేశీయులను హెచ్చరిస్తూ చర్చిల్ ఇలా ఉపన్యసించాడు:

"400 సైనికదినజనులు నేటికీ హిట్లర్ వశమై వున్నవి. అతడి రాజకీయపోలీస్ బృందం జర్మనీప్రజలన్ను తన గీచినగీటున నాటకుండా చేయగలదు. పూర్వం కెయిజరు (జర్మన్ చక్రవర్తి) కు సైతం ఇటువంటి బృందం లేదు. జర్మనుల తమ ప్రస్తుత పరిపాలనలో కేవలం దుఃఖభాజనులు. కాని అబ్బందానికి జడిసి మాట్లాడలేరు కలిదండ్రులు పొరపాటున నోటజారనిడిచిన మాటలను బిడ్డలు తమ ఉపాధ్యాయులకు, పోలీసులకు తెలియజేస్తారట కదా!"

"హిట్లరుకు, తదితర దుర్మార్గ బృందానికి తాము చేసినపని ఎంతఘోరమైనదీ తెలియకపోలేదు. ఇతరుల ప్రాణాలను బలియివ్వడం వారికి లెక్కలోనిది కాదు. జర్మన్ దళాలవలనకు ఎగురైన తావులన్నిటిలో అతిచాతుర్యముతో పోరాడినవి. పెద్దపెద్ద యుద్ధములు మున్ముందు జరుగగలవు.

శత్రువు నవ్నాగములుకొత్త రకందాడులు

"శత్రువు మనపై కొత్తరకం దాడులు ప్రారంభించగలడనే సూచనలు కొన్ని కనపడుతున్నవి. కొలదిమాసాలనుండి ఇందుకోసమనే కనిపెట్టివుంటున్నాము. ఏమేని కానివ్వండి, దానిమూలాన చివరకు యుద్ధగతిలో మార్పురావడం అసంభవం.

"మన అనుమానములు నిజమైతే, దేశీయులందరు దేశరక్షణశాఖ సేవకులందరు అప్రమత్తులై మెలగవలసివున్నది. దేశంలో రాజకీయ పాక్షిక వినాదములను రెచ్చగొట్టడానికి ఇది సమయం కాదని అందరము తెలుసుకోవలెను."

యుద్ధాంత్వరగా ముగిసేమాట అబద్ధం

యూరప్ యుద్ధం శీఘ్రంగా ముగింపుకు వస్తుందని ఊహించే కొందరిభావనను ఖండించి చర్చిల్ ఇలా అన్నాడు:—

"నెలనెలకు యుద్ధంవల్ల నష్టం హెచ్చుతున్నది. ఆ నష్టాన్ని పూడ్చుకోవడం మరింత కష్టం. అందుచేత త్వరగా యుద్ధం ముగిసిపోతేనే బాగుండును. కాని పరిస్థితులు అందుకు భిన్నంగా వున్నవి.

"జర్మనీ వేగంగా పతనం కాందగలదని భావించరాదు. అది బుద్ధిహీన ఆలోచన. లండన్‌లో తప్పిందిగాని లేకుంటే ప్రపంచాధిపత్యం సంపాదించి వుండవలసిన జర్మన్ శత్రువులను, అత్యాచారులను బద్ధవిరోధులను నాశనంజేసి మన్నన కలిపివేసినంతవరకు మనము, మన మిత్రబృందము మరొక ఆలోచనకు గడంగరాదు. అట్లు జరుగుట బహు ప్రమాదకరము అందరం శాయశక్తులా కృషిచేసి, మనము సాధ్యసిద్ధిని పొందవలెను."

యూ-బోటు ప్రమాదం తప్పింది

శత్రు సబ్ మెరైనుల వలన ప్రమాదము తప్పిందంటూ చర్చిల్ ఇలా అన్నాడు:

"ఒకప్పుడు యూ-బోటు (శత్రు సబ్ మెరైను) ప్రమాదం మహావిపరీతంగా వుండేది. జర్మన్ సబ్ మెరైనుల నడుములను విరగగొట్టినాము. వాటివలని ప్రమాదం తప్పింది.

"మన అదృష్టంకొలదీ జపానుకూలం ఇతరత్ర కలిగినేతప్ప, 1944 లో యుద్ధం సరమదశను సమీపించేది ఖాయమే."

"రాబోవు ఈ మహాసంగ్రామం వాటరూ (పెపోలియనుకు ఓటమి సంప్రాప్తించినతావు) వటిస్‌బర్గు (అమెరికాలో అబ్రహాంలింకన్ పక్షం అంతర్యుద్ధంలో ఎదటిపక్షాన్ని క్రింద చేసిన ప్రదేశం) యుద్ధాలను మించిపోగలదని నా ఊహ. బ్రిటన్‌లో, అమెరికాలో అనేక కుటుంబాలు దుఃఖం అనుభవించక తప్పదు. ఈ యుద్ధంలో మనం నెగ్గి, ముందు తరాలవారిసౌభాగ్యాన్ని సుస్థిరం చేయదలుచుకుంటే, అమెరికా బ్రిటనులు ఒండొరులకు సహాయపడవలెను. ప్రపంచశాంతిస్థాపనకై ఏర్పాటుకొనగల ప్రాపంచిక వ్యవస్థను భంగం గలుగనిరీతిని రాజ్యద్వయం పరస్పరం సమాదరంతో మెలగవలెను."

ఇటలీరంగంలో జర్మనులరక్షణశ్రేణి

ఇటలీరంగాన్ని గురించి ఉపన్యాసం లో చర్చిల్ ఇలా ప్రస్తావించాడు:—

"వానుపార్శ్వం నుండి దక్షిణపార్శ్వం వరకు కాంగ్రెసుడివిజనుండి, గారిగ్లియానో నోదాకా ఇటిర్నియా ఉత్తరాన పర్వతప్రాంతంనుండా పర్వతాలపు దక్షిణశ్రేణిని జర్మనులు నిర్మింప సంకల్పించారని మనకు వశమైన శత్రుసైనికులద్వారా తెలుసుకున్నది."

వాగ్దానభంగం జరుగలేదు

ఒంటిగా యుద్ధంలో బ్రిటన్ నిల్చివున్నవాటిసంగతి సభికుల స్మరణకు తెచ్చి చర్చిల్ ఇలా ప్రసంగించాడు:—

"నాజీలు దేశాలను దిగమింగినపుడు, ఆ దేశాలకు విముక్తి కలిగేవరకు మనం పోరాడుతామని నేను 1940 నవంబర్ లో బ్రిటిషు ప్రజల ప్రతిజ్ఞను లోకానికి చాటితిని. అమెరికాతో జపాను కలహమునకు కాలుద్రవ్వినే మనమును జపానుతో యుద్ధము ప్రకటింతుమని 1941 లో చాటితిని. చెప్పినట్లు చేసితిమి.

'సామ్రాజ్యపు అంత్యక్రియల' ముచ్చట పునరుక్తి

"బ్రిటిష్ సామ్రాజ్యపు అంత్యక్రియలను జరిపించడానికి నేను ఉద్యోగస్వీకారం చేయలేదని 1942 లో నడువుట ప్రకటనమని తలచితిని. నేటికీ నా అభిప్రాయ మదే ఇందులో బాహాటికి మేమీ లేగు."

సభలో స్మట్సు హాజరు

ఫ్రెంచి జాతీయవిముక్తి సంఘంలో ఐక్యమత్యం పెంపొందింది, భావి ఫ్రెంచి భాగ్యానికి వృద్ధికి సంఘం కారణం కాగలదని ఆశిస్తూ చర్చిల్ ప్రధాని ఉపన్యాసం ముగింపు చేశాడు.

ఈ సభలో దక్షిణాఫ్రికా ప్రధాని ఫీల్డు మార్షల్ స్మట్సు హాజరై వుండినాడు. మిత్రము, సాటియోధి అయిన చర్చిలను స్మట్సు అభినందించాడు.

సిద్ధమకరధ్వజం గూడ దీనికి సాటికాదు.

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి

కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్, ఢిల్లీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యములగురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూరులోని మా ప్రధానకార్యస్థానమునకు విచ్చేసి అన్ని విషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (పబ్లిషర్)

కొలదికాలముక్రిందట పండిట్ తాకూర్ దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహాయత్ మొహమ్మద్ ఖాన్ గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిక్," యిటీవల ప్రకటించిరి. ఒక ముసలిగొల్లవాడు కృష్ణలాతి కొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును భారబాటున ఒకేసారి పుచ్చుకొననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొననియు ఖాన్ గారు శర్మాజీతో చెప్పెనట. కర్మాజీ ఆ మహాత్ముని దర్శించినదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్పుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే సత్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, అకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపోర, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రమువగైరాలన్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాంజాకిల్లా (మద్రాసు) మహాశక్తిదాతవాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని తూకము 12 పౌలు హెచ్చెననియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధిపోయెను. భోపాల్, రాబర్టు, బాల్మాకండ్, యీ ఔషధము మరణించుచున్నయొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలి యందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్ గారు ప్రచురచేసిన దీనితో సమానమైన ఔషధములేదని వ్రాశ్చిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్క గవర్నరు, కే. బి. సి. హెచ్. కుసీమహమ్మద్, రాజా బహదూర్ ఆఫ్ శాలింపూరి స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను వేనోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియ మా పేరుతో ఇండియాగవర్నమెంటువద్ద రిజిస్టరు కాబడియున్నది.

తయారుచేయు విధము:— 20 తు॥ స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్ల నాల్గి, 1½ మామ భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పినూరి 5 రోర్ల పిడకలతో పుకము వెయ్యవలెను దానిని ఒక తులం పారతాళవర్కి, 1½ మామ భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైవలెనే పురము వేయవలెను. మూడవసారి ఒకతులని శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము మామచేర్చి నూరి నాల్గవసారి ఒక తు॥ స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కర్పూర్ భీమసేని మామచేర్చి పుకము వేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుకము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, సరికిసరి "ఇంద్రబాధు" చేర్చి, ఒక ఇనుప పెనముమీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒక కుండలోపెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసము లుంచిన పెనుక తీసిఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. 30 మోతాదులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజిచేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 12 షిల్లింగులు మనియార్డరు ద్వారాగాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd)
No. 407, Cawnpore (U. P.)
H O Shahjahanpur

Our Agents —
1. Mr Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khari Booli, Delhi.
3. Mr C J Madappatta, Roman Catholic Church Pappensissery, (P. O) N Malabar (S I)

మా ఔషధము పోలిన యితర నకలు మందులకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ఆంధ్రవిశ్వవిద్యాలయములో నావలువిమానాల ఇంజనీరింగు

యుద్ధానంతరం బోధిస్తారు

బెజవాడ, నవంబరు 8:— ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విమానాలకున్నూ, నావలకున్నూ సంబంధించిన ఇంజనీరింగుశాస్త్రములు యుద్ధానంతరం బోధించుటకు ఏర్పాట్లు చేయవలెనని ఆలోచిస్తున్నారు. ఈనెల 10 తేదీ 11 తేదీలందు నౌకాశాస్త్రవిమానశాస్త్రములకు సంబంధించిన కమిటీ ఒకటి మద్రాసులో సమావేశమగును. కాకినాడలోని ఇంజనీరింగు కాలేజి ప్రిన్సిపాలు ఆగు ఫిలిపాటుగారు ఆసభకు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రస్తుతం వైస్ ఛాన్సెలరుగా పనిచేయుచున్నట్టియు, ఆక మిటికి కార్యదర్శియునగు ఎం. సుబ్బారావుగారు నిటిరాత్రి మద్రాసుకు వెళ్లిరి. మద్రాసు విద్యాశాఖ డైరెక్టరు, డా॥ ఘటక్ గారు, ఎస్. ఎస్. హాయిగారు, ఎస్. సి. డైయిరరుగారు డా॥ ఎస్. భగవంతంగారు (నవంబరు కమిటీ సభ్యులు) వీరుకూడా సమావేశానికి హాజరవుతారు.

సభలో స్మట్సు హాజరు

ఫ్రెంచి జాతీయవిముక్తి సంఘంలో ఐక్యమత్యం పెంపొందింది, భావి ఫ్రెంచి భాగ్యానికి వృద్ధికి సంఘం కారణం కాగలదని ఆశిస్తూ చర్చిల్ ప్రధాని ఉపన్యాసం ముగింపు చేశాడు.

ఈ సభలో దక్షిణాఫ్రికా ప్రధాని ఫీల్డు మార్షల్ స్మట్సు హాజరై వుండినాడు. మిత్రము, సాటియోధి అయిన చర్చిలను స్మట్సు అభినందించాడు.

రెక్రూటుమెంటు

రాయల్ ఇండియన్ నేవీ, ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఎయిర్ ఫోర్సు.

నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్సులలో గుమాస్తాలు, టెక్నీషియనులుగా చేరుటకు నఖిలపించువారిని సందర్శించి, సెలెక్టుచేసుకొనుటకు, మద్రాసు, అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసరుగారు, కడపజిల్లాలో పర్యటనము చేయనున్నారు.

సంచారకార్యక్రమము

పట్టణాలు	సందర్శించు స్థలములు	తేదీలు - కాలము
ప్రొద్దుటూరు	ట్రావెలర్సు బంగళా	15-11-48 ఉ॥ గం 9 నుంచి
		16-11 48 మ॥ గం. 3 వరకు
జమ్మలమడుగు	,,	17-11-48 ఉ॥ గం. 8 నుంచి
		సా॥ గం 6 వరకు
కమలాపురం	,,	18-11-48 మ॥ గం 2 నుంచి
		19-11-48 ఉ॥ గం. 11 వరకు
కడప	రెక్రూటింగు ఆఫీసు	19-11-48 మ॥ గం. 2 నుంచి
		21-11-48 సా॥ గం. 6 వరకు

ఆంధ్రమహాసభ చిత్రాలు

బళ్లారి ఆంధ్రమహాసభ సందర్భంలో మా ప్రతినిధి తీసిన ఛాయాచిత్రాల (అక్టోబరు 23, 24, 25, 26, 31 తేదీల పత్రికలలో ప్రకటితమైనవి) కాపీలు ఈదినుక సైజులలో వెలకు లభించును. కావలసినవారు ఏ చిత్రాలు ఏ సైజులో కావలసినది తెల్పుచు ఖరీదు వెంటనే పంపగోరెదము.

వెలలు

¼ ప్లేటు	కాపీ	1-కి	రు 2/-
కాబినెట్	,,	,,	రు 4/-
ఫుల్ ప్లేట్	,,	,,	రు. 6/-

పోస్టు ఖర్చులు అ. 10/- లు. ప్రత్యేకము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

మలేరియా

మలేరియా, కాలఅజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము లివర్, స్ప్లీను ఉబ్బరము, కాళ్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుర్గుణములు కలుగవు. జ్వరాన్ని, జ్వర లక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియాజ్వర పీడితులను గర్భిణీస్త్రీలు కూడా వాడవచ్చును.

RAYMANN LABORATORIES,
Post Box No. 12210 Calcutta.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, (2) తెణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

గవయౌషధము

పర్యవృద్ధికి ఎ. పి యాకతి శ్రేష్ఠమైన మందు ఆజస్వంతమైన పుంస్త్వము నిచ్చి, క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చి ఎల్లరకును దాంపత్య జీవితమునందు ఆనందమును కలుగజేయును

వెల సీసా రు 10/-

మదనమంజరీఫార్మసీ, 184, వైనాలబారు, మద్రాసు
బెజవాడ — శ్రీనివాస మెడికల్ స్టోర్సు, వాల్తేరు
కాకినాడ — లక్ష్మీనారాయణ అండ్ కో
రాజమండ్రి, ఈశ

అంతర్జాతీయ సహకార జయంతి ఉత్సవములు

రాజమహేంద్రవరములో సభ

రాజమహేంద్రవరము, నవంబరు 7:—

ఆంధ్ర దేశము కో-ఆపరేటివు యూనియను, రాజమండ్రి కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకువారి యాజమాన్యమున 21 వ అంతర్జాతీయ సహకార జయంతి ఉత్సవము, నిన్న సాయంకాలము సెంట్రలు బ్యాంకు ఆవరణలో జయప్రదముగా జరుపబడెను. ఈ సభకు జనాబ్ మీర్ అక్రమ్ అలీ సాహేబు ఎం. ఎల్. ఏ. గారు అధ్యక్షత వహించిరి.

తూర్పు గోదావరిజిల్లా సహకారసంఘముల డిప్యూటి రిజిస్ట్రారు శ్రీయస్. రామారావు నాయుడుగారు సహకార పతాకోత్సవమును జరిపిరి.

రాజమండ్రి కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకు అధ్యక్షులు శ్రీ మారిన నరసన్నగారు అంతర్జాతీయ సహకార సమితివారి తీర్మానమును ఉపపాదింప రాజమండ్రి శుబుకలక్టరు శ్రీ ఏ. ఉద్దండరావుగారు పిల్లైగారు తీర్మానమును బలపరచిరి. తీర్మానము పై సెంట్రలు కో-ఆపరేటివు స్టోర్సు కార్యదర్శి శ్రీ డి. సుందరంగారుకూడా మాట్లాడిరి. అంతట సభవారు తీర్మానమును ఆమోదించిరి.

తూర్పుగోదావరిజిల్లా కలక్టరు శ్రీయస్. రాఘవేంద్రరావుగారు కూడ సభకు విచ్చేసిరి వందనములతో సభ ముగిసెను.

కుని

తుని, నవంబరు 7:—

6-11-48 లోజున యీ పట్టణపు సహకార సంస్థల యాజమాన్యమున ఇంద్రగాన్సు సహకార పతాకమును యేనుగు మీద అలంకరించి ఊరేగింపు పుర్వోత్సవము జయప్రదముగా జరిగింపబడినది. యీ పతాకోత్సవము జరిగిన పిమ్మట లండను నుండి అంతర్జాతీయ సహకార సమితివారు పంపిన తీర్మానమును శ్రీ రాజావారి హైస్కూలు భవనములో శ్రీ కాశీభట్ల ఉమామహేశ్వరరావుగారు (హెడ్మాష్టరు) అధ్యక్షతను జరిగినసభలో ప్రవేశపెట్టబడి ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

ఫుడ్ గ్రెయిన్ కంట్రోలు ఆర్డరు క్రింద కేసు

అప్పీలులో అనంతపురం వర్తకుని విడుదల

అనంతపురం, నవంబరు 8:—

బి. రామసుబ్బయ్య అను వర్తకుడు బియ్యము వ్యాపారమునకు లైసెన్సుపొంది గడచిన మేనెలలో మదూరు గ్రామమునుండి జూలూరుశాల్వకు 60 మూటల వడ్లు తీసుకొని పోవుచుండెననియు, అందువల్ల అతడు ఫుడ్ గ్రైన్సు కంట్రోలు ఆర్డరును అతిక్రమించి నడచెనని తలచి అనంతపురం అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రీటుగారు అతనికి నూరు రూపాయలు జుల్మానా విధించుటేగాక డిఫెన్సురూల్సు 81 (4) మేరకు అతని 60 మూటలు ఫర్‌ఫిటు చేయుచు ఉత్తర్వు చేసియుండిరి.

దానిపై రామసుబ్బయ్య జిల్లాజడ్జిగారి కోర్టులో అపీలుచేసి గ్రైన్‌కంట్రోలు ఆర్డరులో "పొట్టుతో కూడిన బియ్యము" "పొట్టుతీసిన బియ్యము" అని వేర్వేరుగా నిర్వచనం చేసియుండినను తనకొసగిన లైసెన్సులో "బియ్యము" అని మాత్రము ఉన్నందున పొట్టుతో కూడిన బియ్యము పొట్టుతీసిన బియ్యముకూడా వ్యాపారము చేయుచుండునని వాదించెను.

విచారణానంతరం జడ్జిగారు వడ్లవ్యాపారమునకు లైసెన్సు పొందినచో బియ్యమువ్యాపారము చేయరాదనియు కాని బియ్యమువ్యాపారమునకు లైసెన్సు బడసినవడ్లు బియ్యము రెండును వ్యాపారము సాగించవచ్చునని అభిప్రాయపడి ఈలైసెన్సుదారుకు ఒసగిన లైసెన్సు నిశ్చితముగా లేక ద్వంద్వముగా నున్నందున నిందితుని వదలిపెట్టుచు మొన్నటిదినం తీర్పు చెప్పిరి.

క్షేత్రజ్ఞ నిపదముల సమగ్ర ప్రచురణ

రాజమహేంద్రవరంలో క్షేత్రజ్ఞనివర్ధంతి

విద్వాంసుల సూచనలు

రాజమహేంద్రవరము, నవంబరు 7:—

రాజమహేంద్రవర లలితకళా పరిషత్తువారి యాజమాన్యమున నేటిసాయంకాలము చిత్రమహాలులో క్షేత్రజ్ఞనివర్ధంతి జయప్రదముగా జరుపబడెను.

ఈసభకు శ్రీ తల్లాప్రగుల శివశంకర శాస్త్రిగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ గాడిల్లి పయిడిస్వామిసోదరులు, సన్నాయిపాటతో సభ ప్రారంభమయ్యెను. లలితకళాపరిషత్తు అధ్యక్షులగు శ్రీ విస్సా అప్పారావుపంతులుగారు సభ జయప్రదంగా జరుగవలెనని కోరుచు శ్రీ హరినాగభూషణము, మదరాసు వాస్తవ్యులగు శ్రీ టి. విసుబ్బారావు, శ్రీ పి. సాంబమూర్తిగార్లు పంపిన సందేశములను చదివి వినిపించిరి.

శ్రీ హరినాగభూషణముగారు వారి సందేశములో ఇట్లు వ్రాసిరి:—

"క్షేత్రయ్య కృష్ణామండల ప్రాంతమగు మొవ్వయను గ్రామమున జన్మించి శ్రీ వేణుగోపాల భక్త శిఖామణి. అతడు అష్టపదిగేయరచన మొనర్చి ప్రసిద్ధవహించిన శ్రీ జయదేవు అపరావతారమని చెప్పనొప్పును. సంగీత సాహిత్యములందు శ్రీ వారికిగల పాండితి అపారపారావార సదృశమని వారి గేయములు చాటుచున్నవి. శ్రీ వారి గేయములు శృంగారరస ప్రధానములయ్యు శ్రీ త్యాగరాజస్వాముల నిందకు దావలముగాక భగవద్భక్తి పుంజీభూతములుగ విరాజిల్లెడిని

ఉత్తమోత్తములు

మదరాసు వాస్తవ్యులైన శ్రీ టి. విసుబ్బారావుగారు తమ సందేశంలో ఈక్రింగా వ్రాసిరి: —

"కర్ణాటక సంప్రదాయంలో ఉత్తమోత్తములలో క్షేత్రజ్ఞులొకరు. స్వరసాహిత్య సరసస మ్మేళనంలో ఈతని మించినవారుగాని, ఇతనికి సమములుగాని లేరు. కీర్తనప్రదీప్తిలో గాని, 'రాగసుధారసంలో' గాని, శృంగారభావచిత్రణంలో గాని క్షేత్రజ్ఞుని పదాలు అమూల్యములు, అప్రతిమానములు.

క్షేత్రజ్ఞ పదాలను సమగ్రంగా ప్రచురించాలి

ప్రొఫెసరు పి. సాంబమూర్తిగారి క్రింద సందేశం పంపారు. "క్షేత్రయ్య 17 వ శతాబ్దంవాడు. ఈతని పేరు ఆచంద్రార్కమిలిచి వుంటుంది. ఈయన రచించిన పదాలు 1500 లకు పైగా కలవు. త్యాగరాజు చేతులలో కృతులు ఉత్కృష్టతను కాంచినట్లు క్షేత్రజ్ఞుని రచనలలో పదాలు పరిణతి గాంచినవి గంగలహరివంటి ఈతని గానఫణితీ, సరసమూ, పొలభ్యము అయిన సాహిత్యసంపదా, అసంపూర్ణరాగములలోకూడా గేయముల సృష్టి కుట ఈ మొదలైన గుణములచేత క్షేత్రయ్యగారు పండితులచేతను విమర్శకులచేతను గొప్ప మెప్పును పొందినాడు. ఆధ్యాత్మికవేమాదర్శాన్ని గురించి క్షేత్రయ్య గానం చేశాడు. క్షేత్రయ్యగారి పదాలన్నిటికి సమగ్రంగా ముద్రించి, ప్రచురించుట అవశ్యకర్తవ్యం.

శ్రీ బి. యస్. లక్ష్మణరావుగారు, వారు మార్తె క్షేత్రజ్ఞుని కొన్ని పదములను పాడిరి. శ్రీ శిష్టు సర్వశాస్త్రిగారు ఫిడేలుతోను, శ్రీ వారణాశి యజ్ఞనారాయణగారు మృదంగముతోను వీరికి హంగుగా నుండిరి. శ్రీ మంచాళ జగన్నాథరావుగారు వీణపై కొన్ని క్షేత్రజ్ఞుని పదములను పాడిరి శ్రీ వారణాశి యజ్ఞనారాయణగారు మృదంగముతో వారికి హంగు గానుండిరి.

వందనములతో సభముగిసెను.

మోనపేట

నవంబరు 7:—ఇచ్చట దాదాపు 8 సం॥ గా మునిసిపల్ కమీషనరుగా వుండు శ్రీ ఆర్. లక్ష్మీపతిగారిని అనంతపురపు మునిసిపాలిటీకి మార్చియుండులాగున ఉత్తరువు వచ్చియుండుటచే నిన్నటిదినము శ్రీ నింగల్లు చన్నవీరయ్యగారి అధ్యక్షతక్రింద మునిసిపల్ అవసరసమావేశము గావింపబడి శ్రీ లక్ష్మీపతిగారు ఈ పట్టణమునమరిగొన్ని నోజులవరకు వుంచులాగున ప్రభుత్వమువారి ప్రార్థించుచూ తీర్మానమును గావించి సదరు తీర్మానమును తంతిద్వారా ప్రభుత్వమువారికి పంపిరి.

గత 2, 3 వారములుగా క్రొత్త ధాన్యము విక్రయమునకు వచ్చుచున్నది. జొన్నలు రు 8 కేర్ల వరకును విక్రయింపబడుచున్నవి.

ముదిగుబ్బ

నవంబరు 7:—కదిరితాలూకాలోని యీ గ్రామమున ందు ఆయుర్వేద వైద్యశాలను 7 తేదిన ఆయుర్వేద భూషణ పండిత సి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు దీపల ఉపయోగార్థమై ఏర్పాటు చేసియున్నారు. ప్రారంభోత్సవము గొప్పగా జరిగినది.

'నాట్యకళా విశారద' అద్దంకి శ్రీరామమూర్తిగారు

ఏలూరు పౌరుల సన్మానం

'నాట్యకళావిశారదబిరుదం'

ఏలూరు, నవంబరు 7:—

నిన్న ఏలూరు పౌరులు సుప్రసిద్ధ నటశేఖరులైన శ్రీ అద్దంకి శ్రీరామమూర్తిగారిని న్యూనిసిపలు వైస్ఛైర్మనుగారైన శ్రీ దామరాజు వెంకట్రావుపంతులుగారిని సుర్రపుబండిపై ఊరేగింపు జరిపిరి.

సాయంకాలం శ్రీ రామకృష్ణటాకీస్ హాలులో శ్రీ మోచర్ల బియ్యన్నపంతులుగారి అధ్యక్షతను సన్మానసభ జరిగెను.

సభకు శ్రీయుతులు స్థానం నరసింహారావుగారు, గండికోట జోగినాథంగారు, అరణి సత్యనారాయణగారు, పంచాంగం రామానుజాచార్యులుగారు, కొచ్చర్లకోట సత్యనారాయణగారు, పారుపల్లి సత్యనారాయణ, ఉప్పలూరి సంజీవరావు మున్నగు పెక్కు నటకళావతంసులును, ఏలూరు పురప్రముఖులును హాజరైరి.

సన్మానసంఘమువారితరపున శ్రీ మోచేర్ల వెంకటసుబ్బారావు జమీందారుగారు సన్మానపత్రమును జదివి రజతపేటికయందుంచి సమర్పించిరి. అనంతరము శ్రీ దివాన్ బహదూర్ మోతే గంగరాజు జమీందారుగారు శ్రీ శ్రీరామమూర్తిగారిని నూతన వస్త్రాలంకృతుల నొనర్చిరి. ఇతరసంస్థలవారు కూడ సన్మానపత్రముల సమర్పించిరి.

శ్రీస్థానం నరసింహారావుగారు సన్మానసభను ప్రారంభించుచూ, శ్రీ రామమూర్తిగారి నటనాసౌష్ఠవమును గురించి ప్రశంసించిరి తరువాత శ్రీయుతులు బందా కనకలింగేశ్వరరావు, తాళ్ళూరి సుబ్బారావుగారు మున్నగువారు శ్రీరామమూర్తిగారి నాట్యకళాజీవితమునుగూర్చి యుపన్యసించిరి. పిమ్మట గాంధీ జాతీయవిద్యాలయ శౌర్యదర్శిగారైన శ్రీ కంభంపాటి కన్నయ్యగారిచే ఏర్పరుపబడిన విద్యాలయబాలికల నృత్యగాన ప్రదర్శనము జరిగెను.

సన్మాన సంఘము తరపున శ్రీ స్థానం నరసింహారావుగారు, శ్రీ రామమూర్తిగారికి "నాట్యకళావిశారద" యను బిరుదమునుపపాదింపగా శ్రీ దా. వెంకట్రావుగారామోదించిరి.

శ్రీ శ్రీ రామమూర్తిగారు జవాబిచ్చుచూ, తామేదైన పొగడ్తకర్హమగు రీతిని నటించియుండినచో అదియంతయూ ఏలూరు శ్రీ సీతారామాంజనేయనాటక సమాజమందు చాలకాలము తిమ్మబోషీంచిన శ్రీ మోతే నారాయణరావు గారియొక్కయు, తమ పరువర్యులగు శ్రీ స్వర్గీయ బి. రాఘవాచార్యులుగారి యొక్కయు దయవలన నని నుడివిరి.

అధ్యక్షుని తుది వచనముతో సభ ముగిసెను.

మదరాసు ధరలు

పేరుసెనగ

మద్రాసు, నవంబరు 10:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	75-8-0	76-0-0
పేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాకులేదు
ఎక్స్‌పెల్లర్ (Inclusive of sales tax)	Rs.	160-0-0
కొంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		17-4-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		205-0-0
చక్కెర		
కాన్పూరు	43-15-3	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, నవంబరు 10:— 1-0 గం.

పవరను 1-కి	(బోరు ధర)	53-6-0
పవరను 1-కి	(చిల్లర ధర)	53-8-0
పెట్లా బంగారు	(తులం)	78-8-0
గోల్డు మూసా తు 1-కి		77-8-0
నీమ వెండి తులము 100-కి	(కేడి)	121-10-0
వెండి తులం	1-కి	1-4-0

స్వదేశీ మిల్లు నూలు

మదరాసు, నవంబరు 10:—

జపాను పట్టుపలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ.	పై.
64/2 నిప్పాన్ చలవరకం	35-12-0	
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	15-10-0	
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు	10-11-6	
60 నెం (5పౌనులు) బూడిదరంగు	19-14-0	
80 నెం (5 పౌనులు)	28-4-0	

మదరాసు క్రొత్తమేయరు

డా॥ నియంతుల్లాగారు ఎన్నుకొనబడిరి

పి. ఎస్. భావ్యంచెట్టిగారు డిప్టీ మేయరు

మదరాసు, నవంబరు 10:—

డా॥ సయ్యదు నియంతుల్లాగారు నిన్న సాయంకాలం సభలో మదరాసు కార్పొరేషను క్రొత్తమేయరుగ ఎన్నుకొనబడిరి. పి. ఎస్. భావ్యంచెట్టిగారు (కాంగ్రెసు) డిప్టీ మేయరుగ ఎన్నుకొనబడిరి.

సంప్రదాయం ప్రకారం తొలిరోజున జరిగినముస్లిముసభ్యుల సభయందు సి. హెచ్. షిబ్లీఖుల్లాగారు మేయరుపదవికి ఎంచబడినను, డా॥ నియంతుల్లా గారుకూడ పోటీ చేయ నిశ్చయించినట్లు తెలిపినందున నిన్న 4 గం. మేయరుగారిలో కార్పొరేషనుసభ్యులందరి ఇంఫార్మలుసభ జరుపవలసి వచ్చెను. ఆ సభకు యూరోపియనుసభ్యులుకూ రాలేరు ఇరువురి పేర్లు ప్రతిపాదింపబడి, ఓట్లు గైకొనగా డా॥ నియంతుల్లాగారికి 26 షిబ్లీఖుల్లాగారికి 24 వచ్చినవి. తొలిరోజు నిర్ణయం తారుమారయింది. కనుక కన్వెంషను తిరస్కరించబడినట్లేయని కొందరు సభ్యులనిరి. ఇంఫార్మలుసభ కన్వెంషను ప్రకారమే జరిగింది కనుక ఆ నిర్ణయం సబబయినదేనని 5-15 గంటలకు జరుగు కార్పొరేషను సాధారణసభలో డా॥ నియంతుల్లాగారే ఏకగ్రీవంగా ఎన్నుకొనబడవలెనని పలువురు అభిప్రాయం తెలిపిరి.

5-15 గంటలకు మేయరు అధ్యక్షతన జరిగిన ఎన్నికసభకు 58 మంది సభ్యులు వచ్చియుండిరి. యూరోపియనులుగూడ వచ్చిరి. అనేకమంది ముస్లిముప్రేక్షకులు వచ్చిరి.

ఎం. దామోదరం నాయుడుగారు షిబ్లీఖుల్లాగారిపేరు ప్రతిపాదించగా వేరొకరు బలపరచిరి. ఎం. బాలసుబ్రహ్మణ్యంగారు, డా॥ నియంతుల్లాగారిపేరును ప్రతిపాదించగా వేరొకరు బలపరచిరి. అంతట కె. వి. కృష్ణస్వామయ్యంగారు నగరానికి ప్రథమపౌరునిగ ఎన్నుకోబడదలచినవారే సత్సంప్రదాయాన్ని భంగపరుచరాదని సూచించిరి. పలువురు కన్వెంషను తోసివేయరాదని సూచించిరి. అంతట బాలసుబ్రహ్మణ్యంగారు తమ ప్రతిపాదనను ఉపసంహరించుకొనగా డా॥ నియంతుల్లా గారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరని మేయరు ప్రకటించెను.

మేయరు తాడులింగం మదల్యారు తన మెడలోనున్న బంగారుహారమును క్రొత్త మెయరు మెడలో వేసి కరస్పర్శ గావించి, తాను ప్రారంభించిన మేయరు పరదల సహాయనిధి నివిరు అసోసియేషనులు రెండు పర్యవహింప ఒప్పగించుచున్నాననిరి. నియంతుల్లా గారు అధ్యక్షపీఠ మలంకరించిన వెనుక పలువురు వారికి పూలదండలు వేసిరి.

తరువాత డిప్టీ మేయరు పదవికి పి. ఎస్. భావ్యంచెట్టిగారి పేరును దామోదరం నాయుడుగారును, సత్రసాల వెంకట్రామనుగారి పేరును కె. వెంకటస్వామినాయుడుగారును ప్రతిపాదించిరి. ఓట్లు గైకొనగా భావ్యంచెట్టిగారికి 30, వెంకట్రామనుగారికి 26, వోట్లు వచ్చినవి. భావ్యంచెట్టిగారిని పూలమాలవేసి, పార్థసారథి నాయకరు తమ డిప్యూటి మేయరు స్థానమును వారికిచ్చిరి.

క్రొత్త మేయరు, డిప్టీ మేయరుల నభినందించుచు, అబ్దులు హమీదుఖాను, కె. వెంకటస్వామినాయుడు, తియబాల్లు, గోపతి నారాయణస్వామిచెట్టి, డా॥ యు. కృష్ణరావు మున్నగువారు ఉపన్యసించిరి.

పి. ఎస్. భావ్యంగారు బదులుచెప్పుచు, తాను సర్వదా కాంగ్రెసుసేవకుడనైనయు, నగరంలోనున్న ముసికి సౌకర్యములను సుస్థిరపరచుట ముఖ్యకర్తవ్యమనియు, మేయరు కొన్ని విధములతో డ్డుటకు తాను సిద్ధముగ నున్నానని చెప్పిరి.

డా॥ నియంతుల్లాగారు పభ్యులందరకు కృతజ్ఞత తెల్పుచు, ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినందున అన్ని సంఘాల ప్రతినిధిగానే భావించుచున్నాను గాని ఒక్క సంఘప్రతినిధిగా నెంచుట లేదనిరి. నగరం అభివృద్ధికి చేయవలసిన పనులన్నీ చేయ ప్రయత్నించెదననిరి. సభ నాటికి ముగిసెను.

ప్రాత మేయరుకి విందు

మేయరుపదవిని విడుచుచున్న రా. బ., సి. తాడులింగం మదల్యారుగారికి నిన్న సన్మానసంఘంవారు రిపనుభవనములలో అల్పాహారముల విందొసంగిరి.

అనంతపురం

నవంబరు 8:— అంతర్జాతీయ సహకార దినమును నిన్నటిదినం ఇచట జరుపబడెను ఉద్యోగోత్తరులు పాల్గొనిరి. జిల్లాకలెక్టరు శ్రీ టి. యస్. రామచంద్రక్ ఐ. సి. యస్. గారు అధ్యక్షత వహించిరి. రాయలసీమ సహకార శిక్షణాలయపు ప్రధానోపాధ్యాయులగు శ్రీ బాలయ్యశాస్త్రిగారు ప్రారంభము నుండి సహకారోద్యమవ్యాప్తిని దాని లాభనష్టములను గురించి ముచ్చటించిరి.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.

సబ్ ఆఫీసు:-బిషెంటరోడ్, సికింద్రాబాద్. బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (డక్కన్.

వెలవని గ్యారంటీరంగునూలు

యే నెంబరు కైనా మాకు వ్రాయుడు

ఏ. ఆర్. పి. సారథి,

రాంనాడ్ రోడు - - - మధుర.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 26 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



యింగ్లీషుడాక్టర్లు, ఆయుర్వేదవైద్యులు, యునానిహకీములచే వాడబడి దేశమంతట ఖ్యాతిగాంచిన మూలికా మలాము. ఏ చర్మవ్యాధి యైనను సరే తప్పక మాన్పును. జమున ప్రతిచోట అమ్మబడును. పెద్దడబ్బి రు. 0-12-0. చిన్నడబ్బి 0-2-6

తయారుచేయువారు:- పిశె కెమికల్ వర్క్సు, గుంటకల్.

మద్రాసు యేజంట్లు:- మెసర్సు. ఆలీడ్ ట్రేడ్ యేజన్సీస్, త్యాగరాయనగర్.



కత్తిపోటు కన్న
కలంపోటు బలమైనది...

ఉక్కుపాళీలు చరిత్రను మార్చివేసి, నిరంతరము మన జీవితములను కొనసాగించుచున్నవి.

జీవితం యొక్క ప్రతి దశలోను ఉక్కు ముఖ్యాతి ముఖ్యమైనది.

TATA and SKOB

తాతా అండ్ స్కాబ్,

తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ & ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.



సరి అయిన ఉడుకు రావడానికి తగిన వేడి నివ్వగల లక్షణాలు కలిగి, చెమ్మలేని వంట సాధనం ఇప్పటికి లభించింది. కామధేనులో వాసనలేదు—ఆహార పదార్థాల సహజమయిన వాసనను కాపాడుతుంది. శ్రేష్ఠమయిన నెయ్యిలవలె పూనకట్టుతుంది, టీనిండా నైటమిన్లున్నవి. ఇది చాలా శుభ్రమయినది, చేతితో తాకబడదు. 4 గ్యాలనులు, 10 పౌనులు, 5 పౌనులు టిన్నులలో నీలు చేయబడి అమ్మబడుతుంది. కామధేను పొడుపు కూడా-నేయికన్నా వెన్నకన్నా చౌక, అయినా, వాటి అంత మంచిది.

తయారుచేయువారు:

మెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్

మెట్టూరుడాం — దక్షిణ ఇండియా

KVK 1 TG

T. N. 3289

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras